



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 25, జూన్, 2025






# నేను సైతం..

## మన్నెంలో రాహుల్ రేలా'

వివరాలు 2 లో..

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం ఐటీడీఏ పీవో గా బాధ్యతలు చేపట్టి జూన్ 25 తో సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంగా పిఓ రాహుల్ పాలన సక్సెస్ స్టోరీ...ఆరడుగుల బుల్లెట్... అభివృద్ధిలో రాకెట్... అఖిల భారత విజ్ఞాన ఖని.. తెలుగు కవి...అడవి బిడ్డలకు అండదండ... మన్యమంతా రేలా జెండా... ఆయనే యువ ఐఏఎస్ ఆఫీసర్ 'గిరిజన బాంధవుడు' బి.రాహుల్.సక్సెస్ కు కేరాఫ్.

భద్రాచలం ఐటిడిఏ పిఓగా ఏడాది కాలంలోనే అద్భుతాలు సృష్టించి...మరో 'అల్లూరి'గా గిరిజనులకు అండగా నిలిచారు.

- అడవి బిడ్డలకు కొండంత అండ..
- గిరిజన ప్రగతికి కీలక అడుగులు..
- పదునైన ప్రణాళికలతో ఫలితాలు..
- ఏడాది పాలనలోనే యువ ఐఏఎస్ మార్క్..
- రాహుల్ రాకతో ఐటీడీఏ అభివృద్ధి ఉరకలు..



## కలెక్టర్‌ని కలిసిన డిఎఫ్ఓ

సూర్యా ప్రతినిధి ఖమ్మం : మంగళవారం నాడు కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించిన జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్





# అక్రమ కట్టడాలకు అధికారుల అండ

- వెంకటగిరిలో యదేచ్చగా అక్రమ నిర్మాణాలు
- ఓ మాజీ అధికారి, కార్యదర్శి నిర్వాకంతో ఏర్పాటు
- పాపంలో నాటి కార్యదర్శి , ప్రస్తుత మున్సిపాలిటీ అధికారి హస్తం
- అధికారుల అడ్డగోలు వ్యవహారంపై మండిపడుతున్న ప్రజలు

ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ : ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరిలో అక్రమ నిర్మాణాల బాగోతం యదేచ్ఛగా సాగుతుంది. అక్రమ కట్టడాలను అరికట్టాల్సిన అధికారులు ఓ వెంచర్ నిర్వహకుడి వద్ద నుంచి ఆమ్యామ్యాలు అందుకొని అడ్డగోలు వ్యవహారానికి తెర లేపారు. ఇందులో గత పంచాయతీ కార్యదర్శి పెద్ద మొత్తంలో సరి చేసుకొని జరిగిన నిర్మాణాలకు ఇంటి పన్ను ఇచ్చి సక్రమం చేశాడు. అటు తర్వాత అదే బాటలో ఓ ఉన్నత స్థాయి అధికారి, నాటి మాజీ కార్యదర్శి, ప్రస్తుత ఎదులాపురం మున్సిపాలిటీ అధికారి చీకటి ఒప్పందాన్ని కుదుర్చుకొని పాలుపంచుకున్నారు.

3వ పేజీలో...



- మండలంలో రూ 3.44 కోట్ల పనులకు శుభారంభం చేసిన ఎమ్మెల్యే జారె
- కూలీలతో వరినాట్లు వేసిన ఎమ్మెల్యే

# గ్రామీణ ప్రాంతాలఅభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం దమ్మపేట మండలంలో పలు గ్రామాల్లో పూర్తి అయిన అభివృద్ధి పనులకు అయన శంకుస్థాపనలు చేసి ప్రజలకు అంకితం చేశారు. దీనిలో భాగంగా మొత్తం రూ. 3 కోట్లు 44 లక్షల 50 వేల వ్యయంతో నిర్మితమైన సీసీ రోడ్లు, పాఠశాలల ప్రహరీ గోడలు, త్రాగునీటి కోసం నూతన బోరు మోటార్లు, పైప్ లైన్లు, హ్యాండ్ పంపులు తదితర పనుల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు.

4వ పేజీలో...

# నేను సైతం..

**మొదటి పేజీ తరువాయి**

## రాహుల్ రాకతో మన్యానికి మహర్దశ...

భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ గా యువ ఐఏఎస్ ఆఫీసర్ బి.రాహుల్ 2024 జూన్ 25న బాధ్యతలు చేపట్టారు. చూడటానికి వయస్సులో చిన్నవాడైన బహు మేధావి. ప్రతీ పని ప్రణాళికలతోనే ముందడుగు వేశారు.తత్ఫలితంగా సత్ఫలితాలు సాధించారు. మన్యానికి రాహుల్ రాక ఏజెన్సీకి మహర్దశ పట్టిందని చెప్పవచ్చు

## విద్యా ప్రగతికి విశేషంగా కృషి..

గిరిజన ప్రగతి విద్యతోనే సాధ్యమవుతుందని విశ్వసించారు. అందుకే తన ఏడాది పాలనలో విద్య పైన ప్రధాన దృష్టి సాధించారు. విద్యాభివృద్ధికి కంకణ బద్ధులై అనేక విప్లవాత్మక విద్యా సంస్కరణలు తీసుకొచ్చారు. ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, ఫ్రీ మెట్రిక్ హాస్టల్స్, జిపిఎస్ పాఠశాలలో ఇలా దాదాపు 348 విద్యాసంస్థల్లో చదువుతున్న దాదాపు 30,854 మంది బాలబాలికల విద్యా ప్రగతికి తనదైన శైలిలో పావులు కదిపారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో 32 గిరిజన గురుకుల విద్యాలయాలలో విద్యనభ్యసిస్తున్న దాదాపు 12,897 మంది విద్యార్థినీ, విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశల పాటుపడ్డారు. ప్రాథమిక దశలో సరైన పునాది పడితే అది ప్రగతికి దోహదపడుతుందని విశ్వసించిన పిఓ రాహుల్ ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యార్థుల నైపుణ్యం పెంపుదలకు ఉద్దీపకం వర్క్ బుక్కులను అందుబాటులోకి తీసుకొచ్చారు. పిల్లలకు కష్టంగా ఉండే గణితము, ఆంగ్లం తదితర సబ్జెక్టులలో నిష్ణాతుల చేత వర్క్ బుక్కులను తయారు చేపించి గిరి బిడ్డలకు పటిష్టమైన విద్యను అందిస్తున్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రతి పాఠశాలకు ప్రత్యేక అధికారులను నియమించడంతో ఈ ఏడాది టెన్త్ ఫలితాల్లో దాదాపు 26 స్కూల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించటం గమనార్హం. టెన్త్ బాల బాలికలకు స్పెషల్ మెనూ, గ్రాఫ్, మ్యాప్ పాయింటింగ్, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, మెటల్ స్కేళు ్ళ, ఎగ్జామ్ ఫ్యాడ్, జామెంట్రీ బాక్స్ తదితర అత్యవసరాలను అందించి టెన్త్ పిల్లలను ఎంతగానో ప్రోత్సహించటం జరిగింది. దీంతో సత్ఫలితాలు సాధించటం విశేషం. ఐటీడీఏ స్థాయిలో పదవ తరగతి బాల బాలికలకు ప్రతిభా ప్రోత్సాహక పరీక్ష 2025 నిర్వహించి ప్రత్యేక ప్రోత్సాహం అందించటం జరిగింది. పాఠశాలల తనిఖీ సందర్భంలో స్వయంగా పిల్లలకు పాఠాలు బోధించి, తగు మెలకువలు చూపించి వారిని ప్రోత్సహించిన సందర్భాలు కోకొల్లలు. విద్య సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశారు. మరమ్మత్తుల పనులకు ఒక్కో విద్యాసంస్థకు రూ.40 వేల చొప్పున రూ. 6,22,030 నిధులను వెచ్చించి పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకున్నారు. గిరిజన పిల్లలు చదువులోనే కాకుండా ఆటపాటల్లో రాణించేలా పిఓ రాహుల్ తనదైన శైలిలో చర్యలు తీసుకున్నారు. విద్యాసంస్థల్లో క్రీడా స్థలాలను గుర్తించి పిల్లలకు క్రీడ తర్ఫీద్ ఇప్పించారు. రూ.25 లక్షలతో క్రీడా పరికరాలు కొనుగోలు చేసి విద్యాసంస్థల్లో అందుబాటులో ఉంచారు. ఉట్నూర్ నందు 2024-25 సంవత్సరంలో జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన క్రీడా పోటీల్లో భద్రాచలం ఐటిడిఏ జోన్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సాధించటం గమనార్హం. గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్య పై అవగాహన పెంపొందించేందుకు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాంను ప్రారంభించి అమలు చేశారు. ఈ ప్రోగ్రాం నచ్చిన గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ అన్ని గిరిజన విద్యా సంస్థల్లో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు చర్యలకు ఉపక్రమించటం పిఓ రాహుల్ సక్సెస్ విద్యాసంస్కరణలకు నిలువుటద్దంగా చెప్పవచ్చు. ఐఐటి, ఎన్ఐటి, ఎంబీబీఎస్, పోస్ట్ గ్రాడ్యుయేషన్, లా, పాలిటెక్నిక్ తదితర కోర్సుల్లో సీట్లు సాధించిన గిరిజన పిల్లలకు ఐటీడీఏ తరఫున ఆర్థిక సహకారం, లాప్టాప్ లు అందించి తగు ప్రోత్సాహం ఇవ్వటం జరిగింది. క్రీడల్లో మెరుగైన ప్రతిభ చాటిన వారికి కూడా ఆర్థిక సహకారం చేశారు

## ఉపాధి అవకాశాల కల్పనకు ప్రత్యేక కృషి..

గిరి బిడ్డలకు విద్య అవకాశాలకు పెద్ద పీట వేయటమే కాకుండా వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోసం పిఓ రాహుల్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు సంపాదించి జీవనోపాధి పెంపొందించుకోవడానికి గిరిజన యువతకు వివిధ ఉద్యోగ,ఉపాధి కోర్సులలో శిక్షణ అందించి వారికి తోడ్పడుతున్నారు. బి.టి.పి.ఎస్, ఐటిసి, జెన్కో ప్రతినిధులతో మాట్లాడి గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేశారు.డీఎస్సీ, నీట్, పోలీస్, ఎస్ఐ వివిధ గ్రూప్ పరీక్షలకలో నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ప్రత్యేక నిష్ణాతులచే కోచింగ్ ఇప్పిస్తున్నారు. భద్రాచలం పట్టణంలో గ్రంథాలయానికి 25 లక్షల రూపాయల ఖర్చుతో రీడింగ్ రూమ్ నిర్మాణం చేపట్టారు. నిరుద్యోగులకు గ్రంథాలయం ఎంతగానో సౌకర్యంగా మారింది.





గిరిజన యువత శిక్షణ కేంద్రంలో కస్టమర్ రిలేషన్షిప్ మేనేజ్మెంట్ కోర్సులో 35 మంది యువతకు ఉచిత శిక్షణ అందించి 34 మందికి ప్రైవేట్ కంపెనీలో ఉపాధి కల్పించడం జరిగింది. ఐటీసీ ప్రదం ద్వారా భద్రాచలంలో పిటీషన్ కోర్సులో 87 మందికి, బూర్గంపహాడ్లో అసిస్టెంట్ ఎలక్ట్రిషన్ 169 మంది యువతకు ఉచిత శిక్షణ అందించి 194 మందికి ప్రైవేట్ కంపెనీలో ఉపాధి కల్పించడం జరిగింది. స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా 654 మంది యువతకు నాక్ మరియు ఆర్ సి టి ఖమ్మం ద్వారా శిక్షణ ఇప్పించారు.

## గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకై...

మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివాసముంటున్న గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకు ఐటీడీఏ పీవో రాహుల్ ప్రత్యేక దృష్టి సారిస్తూ వస్తున్నారు.భద్రాచలం ఏరియా ఆసుపత్రి మొదలుకొని ఏజెన్సీలో ఉన్న పీహెచ్సీలను క్రమం తప్పకుండా తనిఖీలు చేస్తూ వైద్యులు ఎప్పుడు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో పారిశుద్ధ్య మెరుగుదలకు చర్యలు చేపట్టారు.మందులు, వ్యాక్సిన్లు ఎప్పుడు అందుబాటులో ఉండే విధంగా కృషి చేశారు.పీహెచ్సీ ఆవరణలో గిరిజనులకు ఇబ్బందులు కలగ కుండా సిసి రోడ్లు, ఎమర్జెన్సీ ఇతర విభాగాల్లో ఆధునీకరణ పనులు,కొత్త పీహెచ్సీల నిర్మాణం, సిబ్బందిని సర్దుబాటు చేయడం, మారుమూల ప్రాంత పీహెచ్సీలకు అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటుకు కృషి చేశారు.దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న గిరిజనులకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తూ, ప్రమాద బీమా పథకాలు అందించడానికి కృషి చేశారు. తల్లి ఆరోగ్యం పోషకాహార కార్యక్రమం, గర్భిణీ స్త్రీల నమోదు, ప్రసూతి సేవలు, అసంక్రమణ వ్యాధుల కార్యక్రమం, ఆలన, ఈ సంజీవని, తెలంగాణ డయాగ్నస్టిక్, జాతీయ క్షయ నివారణ, కుష్టు వ్యాధి నిర్మూలన తదితర ప్రభుత్వ కార్యక్రమాలను భద్రాచలం ఐటీడీఏ పరిధిలో విజయవంతంగా నిర్వహించడంలో తనవంతు పాత్ర పోషించారు

## గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం ద్వారా పలు అభివృద్ధి పనులు...

గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం ద్వారా పిఓ పలు అభివృద్ధి పనులను నిర్వహించారు. గ్రామపంచాయతీ భవనముల పథకం కింద ఐటీడీఏ పరిధిలోని 1999 గ్రామపంచాయతీ భవనములు మంజూరు కాగా, రూ. 3980.00 లక్షలతో పనులు చేపట్టడం జరిగింది. ఇప్పటికే ఇందులో 53 పనులు పూర్తికాగా, మరో 51 పనులు ప్రారంభ దశలో ఉన్నాయి. మరో 95 పనులు పురోగతిలో ఉన్నవి. గిరిజన భవనముల పథకం కింద 7 గిరిజన భవనములకు రూ. 760.00లక్షలు మంజూరు కాగా వీటిలో ఐదు పనులు పూర్తి కాగా మరో రెండు పనులు పురోగతిలో ఉన్నాయి. గురుకుల పాఠశాల భవనముల పథకముల కింద 12 గురుకుల పాఠశాల భవనములకు రూ. 5520.00 లక్షలు మంజూరైతే ఇందులో ఆరు పనులు పూర్తికాగా మరో ఐదు పనులు పురోగతిలో ఉన్నాయి. మరొకటి ప్రారంభ దశలో ఉంది. ఎస్ టి ఎస్ డి ఎఫ్ పథకం కింద 121 బీటీ రోడ్లు మంజూరు కాగా,రూ. 17849.00 లక్షలతో పనులు చేపట్టి 32 పనులు పూర్తి చేశారు. 56 పనులు పురోగతిలో ఉండగా 33 పనులు ప్రారంభ దశలో ఉన్నాయి. ఏ ఏ పీ సి పథకం కింద 20018 ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలకు మరమ్మత్తుల కోసం రూ. 495.70 లక్షలు మంజూరు గాక పనులు చేపట్టే ప్రారంభించడం జరిగింది. ఇందులో 218 పనులు పూర్తి చేశారు

## గిరిజన మహిళల ఆర్థిక ప్రగతికి చేయూత...

ఎం.ఎస్.ఎం.ఈ యూనిట్ మహిళలు వారి యూనిట్లు నడిపించుకోవడానికి రూ. 20 లక్షల ఆర్థిక సహాయం అందించి వారు మార్కెటింగ్ సౌకర్యం చేసుకోవడానికి అవకాశాలను కల్పించారు. దేవస్థానం, గిరిజన మ్యూజియం, ఐటిడిఏ కార్యాలయంలో షాపులు ఏర్పాటు చేయించి జీవనోపాధికి చేయూతనిచ్చారు. ఆర్టీపి పథకం కింద నిరుద్యోగ గిరిజన యువకులకు వాహనాలు అందించారు. మహిళలు పురుషులతో ఏమాత్రం తీసుకోకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా పిఓ రాహుల్ ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వాటి అమలు దిశగా ప్రయత్నించారు.

## పిసా చట్టం పకడ్బందీగా అమలు చేస్తూ..

గిరిజన గ్రామాలలో లభిస్తున్న సహజ వనరులు గిరిజనులుకే చెందేలా పిసా చట్టం ద్వారా మత్స్య సొసైటీల ఏర్పాటు, ఇసుక ర్యాంపులు మహిళలు నిర్వహించుకునేలా అవకాశాలు కల్పించి గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేశారు.

## గిరిజన రైతాంగానికి చేదోడు వాదోడుగా...

గిరిజన రైతాంగానికి పివో రాహుల్ ఎనలేని సేవలందించారు. గిరిజన గ్రామాలలోని రైతులు పోడు భూములలో పంటలు పండించుకునే రైతులకు సేంద్రియ పంటలపై అవగాహన కల్పించి వారికి కరెంటు బోరు, మోటర్లు సబ్సిడీపై అందించడానికి ప్రత్యేక కృషి చేశారు.గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించడం ద్వారా గిరిజన రైతాంగానికి ఎంతో మేలు చేకూరుతోంది.దమ్మపేట మండలంలోని కొండరెడ్ల గిరిజన గ్రామాలలో లెవెన్ కె.వి విద్యుత్ లైన్ ఏర్పాటు పొడిగించుటకు దాదాపు 6 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించారు. గిరిజనుల పోడు భూములలో వంద శాతం సబ్సిడీతో వ్యవసాయాన్ని ప్రోత్సహించుటకు ఇందిరా గిరిజన సౌర వికాసం పథకం ద్వారా 2 లక్షల 10 వేల గిరిజన రైతులకు, 6 లక్షల ఎకరాలకు రూ.12,600 కోట్లతో బోరు, సోలార్ మోటర్ నియోజకవర్గాల వారీగా అందించడానికి కృషి చేశారు.

## గిరిజన ప్రగతికి అడుగులు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో కొండ రెడ్లకు 274, ఇతర తెగల గిరిజనులకు 4,750 ఇండ్ల ప్రతిపాదనలకు గ్రామాల వారీగా సర్వే నిర్వహించుటకు కృషి చేశారు. ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ద్వారా గిరిజనులకు ఆర్థిక సహాయం అందజేశారు.ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర వైద్య సేవల కొరకు దారిద్రరేఖకు దిగున ఉన్న గిరిజన కుటుంబాలలో 26 మందికి తక్షణ సహాయం కొరకు రూ.6.20 లక్షలు మంజూరుకు కృషి చేశారు. దమ్మపేట మండలం పూసుకుంట, గోగులపూడి కొండ రెడ్ల గిరిజనులకు 12 బోరు బావులు, 11 కేవీ ట్రాన్స్ఫార్మర్లు, 12 లక్షల 14 వేల రూపాయల వ్యయంతో విద్యుత్ సరఫరాకు, గోగులపూడి గ్రామంలో రూ.49 లక్షలతో కొండ రెడ్ల నిరుద్యోగ యువతీ యువకులకు వెదురుతో హస్తకళల శిక్షణ, అగర్బత్తి, సాంబ్రాణి కడ్డీలు తయారీ శిక్షణ, తేనెటీగల పెంపకం,గుబ్బల మంగమ్మ గుడి దగ్గర షాపింగ్ కాంప్లెక్స్ కై జనరేటర్ సౌకర్యం,వెదురు వస్తాద తయారీకి ఆధునిక యంత్రాలు అందించి వారి జీవనోపాధికి కృషి చేశారు.

## భళా ట్రైబల్ మ్యూజియం...

అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుటకు భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో రూ.50 లక్షలతో మ్యూజియం ఆధునీకరణ పనులు చేపట్టి మ్యూజియంను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దటంలో సఫలికృతులయ్యారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ప్రారంభించి మ్యూజియం అభివృద్ధికి రూ. 1 కోటి మంజూరుకు కృషి చేశారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియం గిరిజన సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు పెద్దపీట వేసింది. కోయ, నాయకపోడు, లంబాడా, కొండ రెడ్లకు చెందిన గిరిజన సంస్కృతి ఇక్కడ పరిరక్షించబడుతోంది. గిరిజన సాంప్రదాయ వెదురు ఇల్లులు, మట్టి ఇల్లులు, మంచె, సెల్ఫ్ పాయింట్లు, పిల్లల బోటింగ్,,బాక్స్ క్రికెట్, పిల్లల ఆట స్థలం, విలువిద్య,ఇసుక వాలీబాల్, బ్యాడ్మింటన్ కోర్ట్, గిరిజన సంస్కృతి చిత్రాలు ఏర్పాటు చేయడంతో అవి యాత్రికులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. అంతేకాకుండా గిరిజన ఆహార వంటకాలను ఇక్కడ అందుబాటులో ఉంచటంతో యాత్రికులు ఆస్వాదిస్తున్నారు. నిత్యం వేలాదిమంది వివిధ ప్రాంతాల నుంచి యాత్రికులు ట్రైబల్ మ్యూజియం సందర్శిస్తున్నారు. విహార విజ్ఞాన యాత్ర స్థలంగా ఈ మ్యూజియంభాసిల్లుతోంది.గిరిజనుల కోయ భాష అంతరించిపోకుండా నేటితరం గిరిజన యువతి యువకులకు తెలియజేయడానికి ప్రతి ఆహ్వాన పత్రాలు, కోయ భాష తెలుగు లిపితో ముద్రించి వాటి పరిరక్షణకు కృషి చేశారు.భద్రాచలంలో నిర్వహించిన ముక్కోటి, శ్రీరామనవమి వేడుకల విజయవంతానికి తన వంతు కృషి చేశారు.ప్రతి గిరిజన కుటుంబాలతో ఇంటి సభ్యుడిల వారితో కలిసి మెలిసి గిరిజన జాతరలు, భూమి పండుగలు,ఏరువాక పండుగలో పాల్గొంటూ వారి ఆచార సాంప్రదాయాలను గౌరవిస్తూ ఐటీడీఏ పీవో రాహుల్ వారిలో ఉత్సాహాన్నినింపుతున్నారు. మంచిర్యాల జిల్లాలో స్థానిక సంస్థల జాయింట్ కలెక్టర్ గా పని చేసిన కాలంలో పెద్దపల్లి ఎంపీ ఎలక్షన్లో బెల్లంపల్లి కాన్స్టెన్సీ రిటర్నింగ్ అధికారిగా ఉత్తమ సేవలందించినందుకు గాను తెలంగాణ ప్రభుత్వం తరఫున గవర్నర్ చేతులు మీదుగా ఉత్తమ రిటర్నింగ్ అధికారిగా ప్రత్యేక అవార్డు అందుకున్నారు.





# దేశాల మధ్య చిచ్చుపెడుతున్న అమెరికా

## యుద్ధాలకు స్వస్తి చెప్పి ప్రపంచ శాంతి నెలకొల్పాలి

## వామపక్షాల ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో నిరసన




**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** పశ్చిమాసియాపై సామ్రాజ్యవాద ఆధిపత్యం చెలాయించడానికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దేశాల మధ్య చిచ్చుపెడుతూ యుద్ధాలను ప్రోత్సహిస్తున్నాడని వామపక్ష పార్టీల జిల్లా నేతలు ఆరోపించారు. అఖిలభారత వామపక్ష పార్టీల దేశవ్యాపిత నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం నుంచి సిపిఎం కార్యాలయం మీదుగా బస్టాండు సెంటరు వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, సిపిఎం జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం, న్యూ డిమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇరాన్ దేశంపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడికి అమెరికా ప్రోత్సహించడమే కాకుండా ఆ దేశంపై స్వయంగా బాంబుదాడులకు పూనుకుందని ఇది అంతర్జాతీయ చట్టాలను భేఖాతరు చేస్తూ ఇతర దేశాల సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసేవిధంగా అమెరికా పోకడలు ఉన్నాయన్నారు. తక్షణమే యుద్ధాలకు స్వస్తి చెప్పి ప్రపంచ శాంతిని నెలకొల్పాలని, ప్రపంచదేశాలపై అమెరికా కర్రపెత్తనాన్ని కండించాలని నాయకులు పిలుపునిచ్చారు. అమెరికా తీరుపై ప్రధాని మోడీ నోరుమెదపకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని, అమెరికాతో చేయికలిపి యుద్ధాలను మోడీ ప్రోత్సహిస్తున్నాడా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, జక్కుల రాములు, నేరెళ్ల రమేష్, బోయిన విజయకుమార్, పి సత్యనారాయణాచారి, ధర్మరాజు, గుత్తుల శ్రీనివాస్, మూడ్ గణేష్, షాహీన్, షమీమ్, శాంతి, సిపిఎం జిల్లా నాయకులు లిక్కి బాలరాజు, లక్ష్మి, సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ జాటోతు కృష్ణ, ఉమర్, గౌని నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను నెరవేర్చిన నేత మోదీ

## బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను నెరవేర్చిన నేత ప్రధాని నరేంద్ర మోదీ అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీ లోని మహిళా మోర్చా ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం కోసం తుదిదాకా పోరాడిన నాయకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ అన్నారు. 370 ఆర్టికల్ రద్దు, మేక్ ఇన్ ఇండియా కోసం పరితపించిన నాయకుడన్నారు. శ్యాంకర ముఖర్జీ బలి దివాస్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు పంపిణీ చేసిన నాయకులను అభినందించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు తమ తల్లి పేరు మీద మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్, పార్లమెంట్ కో కన్వీనర్ జిల్లారపు శ్రీనివాస్ రావు, రెడ్డెం నవీన్, కవిత, పారిపత్తి వెంకన్న, ధనలక్ష్మి, అరుణ, కళావతి, శ్రీలత పాల్గొన్నారు.

# అరుణాచలం గిరి ప్రదక్షణకు సూపర్ లగ్జరీ బస్సు

## మణుగూరు డిపో మేనేజర్ కె శ్యాంసుందర్




**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** మణుగూరు ఆర్టీసీ డిపో నుండి అరుణాచలం గిరి ప్రదక్షణకు సూపర్ లగ్జరీ బాస్ ఏర్పాటు చేయడమైనదని డిపో మేనేజర్ కె శ్యాంసుందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. జూలై 8వ తేదీన సాయంత్రం 6 గంటలకు మణుగూరు నుండి బయలుదేరి భద్రాచలం నుండి కొత్తగూడెం ద్వారా కానిపాకం శ్రీ విఘ్నేశ్వర స్వామిని దర్శించుకొని గోల్డెన్ టెంపుల్ ఆలయాన్ని చూసుకొని గురుపౌర్ణమి 10 న అరుణాచలం చేరుకుంటుంది. అక్కడ స్వామివారిని దర్శించుకొని తిరుగు మణుగూరు ప్రయాణం అవుతుంది. ఈ సదవకాశాన్ని మణుగూరు పరిసర ప్రాంత ప్రజలు భక్తులు సద్వినియోగం చేసుకోగలరు. బస్సు చార్జీ పెద్దలకు రూ 5500, పిల్లలకు రూ 2750లు అని తెలియజేసారు. సీట్లు పరిమితంగా మాత్రమే ఉన్నాయి వివరాలకు. 9959225963.7382858121.6305335304. టిక్కెట్లు ఆన్లైన్లో రిజర్వేషన్ చేసుకోవచ్చును రిజర్వేషన్ నెంబర్ 55444 ఆయన తెలియజేశారు.

# అక్రమ కట్టడాలకు అధికారుల అండ





మొదటి పేజీ తరువాయి

తాజాగా ఇప్పుడు మరలా కొన్ని నిర్మాణాలు జరుగుతుండడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది

### నిబంధనలకు తూట్లు...

అక్రమ వెంచర్ ఏర్పాటుచేసిన సమయంలో పంచాయతీగా కొనసాగుతుంది. ఆ నిబంధనలు ప్రకారం నాలా కన్వర్షన్, పంచాయతీ లేఅవుట్ ఉండాలి. అలాగే ఎకరానికి 10% గ్రీన్ బెల్ట్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇవి ఉన్నప్పుడు మాత్రమే ఇంటి నిర్మాణాలకు పర్మిషన్ ఇవ్వాలి. కానీ ఓ వెంచర్ నిర్వాహకుడు గ్రామ కంఠం భూమిని ఆక్రమించుకున్నాడు. దీనికి అనుమతులు వచ్చే పరిస్థితి లేకపోవడంతో అప్పటి కార్యదర్శిని మచ్చిక చేసుకుని ఆ భూమిలో కమర్షియల్ కాంప్లెక్స్ లను నిర్మాణం చేశాడు. ఎటువంటి నిబంధనలు లేకుండా వెలసిన ఆ నిర్మాణాలకు కార్యదర్శి కేవలం ఇంటి పన్ను కట్టించుకున్నాడు. దీన్ని ఆసరా చేసుకున్న ఓ ఉన్నత స్థాయి అధికారి, నాటి కార్యదర్శి, ప్రస్తుత ఎదులాపురం మున్సిపాలిటీ అధికారి యదేచ్ఛగా లోపకారా ఒప్పందాన్ని కుదుర్చుకొని ఓ గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటుకు ఎన్ఓసీ జారీ చేశారు. ఆ సమయంలో ప్రభుత్వం డిటిసిపి నిబంధనలను కట్టిన తరంగా అమలు చేస్తున్నప్పటికీ బేకతార్ చేశారు. తమకు ముట్టాల్సిన మనీ ముడుతుంది తమనెవరు అడిగేది అన్న రీతిలో వ్యవహరించారు.

### అక్రమ కట్టడాలపై చర్యలు ఉండేనా?

అక్రమంగా ఏర్పాటు చేసుకున్న నిర్మాణాలతోపాటు తాజాగా నిర్మాణం జరుగుతున్న గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటుపై అధికారుల చర్యలు తీసుకుంటారా?లేదా అన్న సందేహం ప్రజల్లో నెలకొంది. ఎందుకంటే తప్పుడు వ్యవహారాలు యదేచ్ఛగా సాగించిన సమయంలోనే సదరు వెంచర్నిర్వకుడు ఎంతో చాకచక్యంగా అడ్డగోలు పనులను జరిపించుకున్నాడు. ఇప్పుడు అధికార పార్టీలో ఓ నాయకుడిని అడ్డం పెట్టుకొని చక్రం తిప్పుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. దానికి తోడు ప్రస్తుత ఎదులాపురం మున్సిపాలిటీలో నిర్మాణ అనుమతుల్లో కీలకంగా వ్యవహరించిన అధికారి పనిచేస్తుండటంతో ఇంతలా జరిగిన ఉల్లంఘనలపై చర్యలకు ఉపక్రమించరేమోనని చర్చించుకుంటున్నారు. ఇప్పుడు గనుక వీటిని మున్సిపాలిటీ అధికారులు కట్టడి చేయకపోతే ఈ వ్యవహారాన్ని ఆసరాగా చేసుకుని మరిన్ని అక్రమ నిర్మాణాలు జరిపే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. కాబట్టి అధికారులు ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లు తన మన అనే భేదం లేకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



### నోటీసులు జారీ చేశాం : ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆల శ్రీనివాస్ రెడ్డి

అక్రమ కట్టడాలను సహించేది లేదు ఎంత పెద్ద వారైనా సరే నోటీసు జారీ చేశాం. ఎలాంటి నిర్మాణాలు చేయొద్దని చెప్పారు.

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణి చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

- ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం
- పత్తి సీజన్ నాటికి శాశ్వత మార్కెట్ యార్డ్ ఏర్పాటు చెస్తానని హామీ
- జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ ర్యాలిలో పాల్గొన్న రాందాస్ నాయక్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతుల మీదుగా మంజూరు పత్రాలు పంపిణీ చేసారు. మంగళవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలొ జరిగిన కార్యక్రమంలొ వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్ ముఖ్య అతిధిగా హాజరై లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను అందించారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నుంచి జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రధాన రహదారిపై భారీ జన సందోహంతొ ప్రదర్శన నిర్వహిస్తూ రాజ్యాంగాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకంతొ రాష్ట్ర రైతాంగ ఖాతాల్లో వానాకాలం పంట నిధులను జమ చేయడంతో ప్రధాన రహదారి వద్ద రాజీవ్ గాంధీ విగ్రహం ఎదుట రైతు సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్నారు.రైతు సంబరాల కార్యక్రమంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. రైతు సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కేక్ను కత్తిరించి రైతులకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ర్యాలీ ద్వారా బాణాసంచా కాల్చుతూ కళ్యాణ మండపం వద్దకు చేరుకుని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తి చేస్తుందన్నారు. వైరా నియోజకవర్గ కేంద్రంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు రుణమాఫీ అమలు చేశామని, తద్వారా 2 లక్షల లోపు రుణాలున్న రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ ల లోపు ఉచిత కరెంట్, వంట గ్యాస్ పై రూ 500ల సబ్సిడీ అందించామన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని లబ్ధిదారులకు ఇండ్లలో మంజూరు చేస్తున్నామన్నారు. జూలూరుపాడు మండల వ్యాప్తంగా 560 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని,వాటికి సంబంధించిన మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందివ్వడం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, పదేళ్లు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ఆర్థిక అక్రమా లకు పాల్పడిందన్నారు. రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులను ఒక్కొక్కటిగా అధిగమిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నేతృత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళు_న్నారన్నారు. మండల ప్రజలు జరుగుతున్న అభివృద్ధి ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. జూలూరుపాడు మండల కేంద్రంలో శాశ్వత వ్యవసాయ మార్కెట్ ను పత్తి సీజన్ ప్రారంభమయ్యే నాటికి ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి,ఎంపిఓ తులసిరామ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ జిల్లా ఇన్చార్జ్ అర్జున్ రావు, ఓ బి సి భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు, ఎంపీటీసీలు దుద్దుకూరు మధుసూదన్ రావు, పొన్నెకంటి సతీష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంచర్ల హరీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రొకటి సురేష్, వేల్పుల నరసింహారావు,మల్లెల నాగేశ్వరరావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రియాంక, సపావట్ నరేష్, లేళ్ళ గోపాల్ రెడ్డి, దుద్దుకూరి సుమంత్, ధారావత్ రాంబాబు, చౌడం నరసింహారావు, లచ్చు నాయక్, నవీన్ రాథోడ్, కార్య కర్తలు, అభిమా నులు పాల్గొన్నారు.





# పోలవరం పాపం బిజెపిదే






### బ్యాక్ వాటర్ సమస్యకు పరిష్కారం చూపాలి...

### ఐదు పంచాయతీలు కలిస్తేనే భద్రాచలం అభివృద్ధి..

### బిజెపి పాలన దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోంది...

### సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్

### రెండో రోజు సిపిఐఎం రాజకీయ శిక్షణ తరగతులు...

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** ఓట్ల కోసం అనునిత్యం రామ నామ జపం చేసే బిజెపి,పోలవరం నిర్మాణానికి నిధులు విడుదల చేసి శ్రీరాముని గుడిని భద్రాచలం పట్టణాన్ని గోదావరిలో ముంచే పాపానికి ఒ డిగట్టిందని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ ఆరోపించారు. మంగళవారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణ స్థాయి రాజకీయ రెండవ రోజు శిక్షణా తరగతులకు ఆయన ఒకే అతిథిగా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన ప్రసంగించారు. దేశంలో బిజెపి నాయకత్వంలో ఎన్ డి ఏ మూడోసారి అధికారం చేపట్టాక భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజాస్వామ్యాన్ని, ఫెడరలిజాన్ని దెబ్బతీస్తుందని విమర్శించారు. ప్రతిపక్షాలపై సిబిఐ, ఈడి తదితర సంస్థలను ప్రయోగించి బెదిరిస్తుందన్నారు. ప్రశ్నించిన వారిపై అర్బన్ నక్సలైట్లు పేరుతో జైలకు తరలిస్తున్నారని అన్నారు. అధికారం కోసం కులాలు, మతాలు, ప్రాంతాలు మధ్య ఘర్షణలను పెంచుతూ అప్రకటిత ఎమర్జెన్సీని కొనసాగిస్తుందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో ఏడు మండలాలను ఆంధ్రాలో కలిపి భద్రాచలం ప్రాంతానికి తీవ్ర నష్టం చేసింది బిజెపి ప్రభుత్వం అని అన్నారు. పోలవరం పూర్తి అయితే బ్యాక్ వాటర్ తో భద్రాచలానికి ముప్పు తప్పదని ఇంజనీర్ల బృందం స్పష్టం చేసినప్పటికీ నివారణకు మాత్రం కేంద్ర ప్రభుత్వం ముందుకు రావడం లేదని అన్నారు. భద్రాచలం అభివృద్ధికి ముడిపడి ఉన్న ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలపడానికి కూడా ఆసక్తి చూడటం లేదని భద్రాచలం అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాల్సిందేనన్నారు. పోలవరం తో భద్రాచలానికి వచ్చే ముంపు పై సీపీఐఎం 2005 నుండి ఉద్యమాన్ని ప్రారంభించిందని ఆ ఉద్యమంలో ఎన్నో కేసులను ఎదుర్కొని జైలు జీవితాన్ని సైతం పార్టీ కార్యకర్తలు అనుభవించారని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి పోలవరం ముంపు పై అధికారుల నిపుణుల సూచనలను పరిగణంలోకి తీసుకొని అఖిలపక్షం ఏర్పాటు చేసి ఉద్యమాన్ని ప్రారంభించాలని కోరారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వీలైనంత త్వరగా చర్చించుకొని ఐదు పంచాయతీల సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు. భద్రాచలం పట్టణ సమస్యలపై పార్టీ వార్డు కమిటీల ఆధ్వర్యంలో అధ్యయనం చేసి పరిష్కారానికి దశల వారి పోరాటాలను రూపొందిస్తున్నామని తెలిపారు.రెండో రోజు మధ్యాహ్నం సోషల్ మీడియా ప్రాధాన్యతను సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ వివరించారు. రాజకీయ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ గా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి బాధ్యత వహించగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట్రామారావు పారిల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, ఎన్ నాగరాజు, జీవనజ్యోతి,కుంజా శ్రీనివాస్,సిహెచ్ మాధవరావు,భూపేంద్ర, ఎస్ అజయ్ కుమార్, ఏ రత్నం, కనక శ్రీ,చాట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ అంబేద్కర్ వ్యతిరేక శక్తులారా..!!

### అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) –** ఖమ్మం జిల్లాలో వైరా మండలం సిరిపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్లకార్డులతో నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీ సిరిపురం గ్రామ ప్రధాన సెంటర్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం చూపుడు వేలు, ముక్కు భాగాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, దేశ ద్రోహం కేసులు నమోదు చేసి భవిష్యత్ లో ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. ప్రపంచ దేశాలు అంబేద్కర్ మేధస్సును కీర్తిస్తూ ప్రపంచ మేధావిగా గుర్తిస్తుంటే మన దేశంలో ఇటువంటి ఘటనలు జరగడం పరిపాటిగా మారిందన్నారు. బహుజన సమాజం ఇకనైనా సోయి తెచ్చుకొని అగ్రవర్ణ పార్టీలకు ఓట్లు వేయకుండా మన ఓట్లు మనమే వేసుకుని రాజ్యాధికారం సాధిస్తే భవిష్యత్ లో అంబేద్కర్ కోసం మాట్లాడాలన్నా, విగ్రహాన్ని ముట్టుకోవాలన్నా భయపడేలా చట్టాలు చేయవచ్చన్నారు. అంబేద్కర్ వ్యతిరేక శక్తులారా ఖబడ్దార్ అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వీరు నాయక్, అల్లకొండ శరత్, ధనుంజయ్, సోను, జైసింగ్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఆదివాసి గ్రామాల్లో పర్యటించిన జిల్లా అదనపు ఎస్పి

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ మండలపరిధిలో వలస ఆదివాసి గ్రామమైన మల్లారం గ్రామపంచాయతీలోని మామిడికుంట గ్రామాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ జి నరేందర్, పాల్వంచ సబ్ డివిజన్ డిఎస్పి ఆర్ సతీష్ కుమార్ సోమవారం సందర్శించారు. దీనిలో భాగంగా ప్రజలతో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ జి నరేంద్ర మాట్లాడుతూ వలస ఆదివాసీలకు పోలీసు వారి సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా కల్పించారు. అలాగే ఎలాంటి సంఘవిద్రోహశక్తులకు సహకరించకూడదని మావోయిస్టులకు సహకారం చేయకూడదని ప్రజలు అందరూ ప్రశాంతంగా జీవించాలని పోలీసు వారికి సహకరించాలని కోరారు.అదేవిధంగా మావోయిస్టులకు సంబంధించిన సమాచారం పోలీసు వారికి అందించగలరని తెలియజేశారు.అనంతరం మామిడికుంట



ఆదివాసి గ్రామ ప్రజలకు దుప్పట్లు, అలాగే చిన్నపిల్లలకు స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ రూరల్ ఎస్సై బి సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# సాయిరామ్ ఏజెన్సీ నోటిఫికేషన్ రద్దు చేయాలి

### జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యండి.యాకూబ్ పాషా



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)–** జిల్లాలో గల మైనారిటీ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తి కొరకు సాయిరాం ఏజెన్సీ ఇచ్చిన నోటిఫికేషన్ తక్షణమే రద్దు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యండి యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ద్వారా కాంట్రాక్టు దక్కించుకున్న సాయిరాం ఏజెన్సీ వారు నిరుద్యోగుల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు శాశ్వత కార్యాలయాన్ని నేటి వరకు ఏర్పాటు చేయకుండా గత కొన్నేళ్లుగా పాల్వంచ లో ఏజెన్సీని నిర్వహిస్తూ అధికారులను మభ్యపెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా జిల్లాలోని పలు పాఠశాలలు, కళాశాలలో బోధన, బోధనేతర సిబ్బంది ఉద్యోగాల నియామకాల కొరకు గురువారం నాడు ఓ దినపత్రికలో క్లాసిఫైడ్ ప్రకటన విడుదల చేసిందని, ఈ ప్రకటన నందు శాశ్వత చిరునామా లేకపోవటం, గడువు తేది రెండు రోజులు మాత్రమే ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. పత్రికలోని క్లాసిఫైడ్ ప్రకటన చూసిన జిల్లాలోని నిరుద్యోగులు తమ దరఖాస్తులను పూర్తి చేసుకొని క్లాసిఫైడ్ ప్రకటనలో ఉన్న ఫోన్ నెంబర్ కు సంప్రదించగా స్పందన లేకపోవడంతో తీవ్ర నిరాశ చెందారని ఆయన తెలిపారు. మిగతా జిల్లాలలో మాత్రం ఔట్సోర్సింగ్ ఉద్యోగాల కొరకు జిల్లా కలెక్టరేట్ లలోని ఆర్.యల్. సి కార్యాలయాలలో దరఖాస్తులు స్వీకరిస్తుండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాత్రం అందుకు భిన్నంగా ఏజెన్సీ వారు ఉధ్యోగ ప్రకటన విడుదల చేసారని అన్నారు. దీని కారణంగా అర్హులైన అనేకమంది నిరుద్యోగులు ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోలేక నిరాశ చెందారని, ఈ విషయంపై సంబంధిత అధికారులకు పిర్యాదు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు దృష్టి సారించి సాయిరాం ఏజెన్సీ కాంట్రాక్టు రద్దుచేసి, మరలా నియామక ప్రకటన జారీ చేసి నిరుద్యోగులకు అండగా నిలవాలని కోరారు.

# ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన తహసిల్దార్



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వాపురం మండల రెవెన్యూ అధికారిగా నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఎ.మణిధర్ మణుగూరు ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వరుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని, వర్షాకాలం లో మండలలో గోదావరి ముంపుప్రాంతాల్లో ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారంతెలియజేస్తూ, సహాయక చర్యలు తీసుకునే విధంగా తోడ్పడాలని సూచించారు.

# గ్రామీణ ప్రాంతాలఅభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి



పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు మంజూరైన చెక్కులు అందించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రాథమిక సౌకర్యాలు ప్రజల ఇంటి ముంగిటికి చేర్చడానికి విశేషంగా కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు. రోబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలకు మంచి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతుగా నిలవాలన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు.పర్యటనలో భాగంగా మార్గం మధ్యలో వరి నాట్లు వేస్తున్న కూలీలను చూసి వారితో కలిసి వరి నాట్లు వేసి వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. అదేవిధంగా నాచారం గ్రామంలో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించి నిర్వాహకులను అభినందించారు. దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎస్సై స్థాయికిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యాభివృద్ధికి నేనుసైతం చేయూత కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మంచినీటి సౌకర్యార్థం కూలింగ్ వాటర్ క్యాన్లు ఉచితంగా అందించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# - భూమి అమ్మిన మా పెద్దమ్మ, పెదనాన్నలను

మాయమాటలతో వశపరచుకుని నాటకం ఆడిస్తున్నారు..,- ఎంతో అన్యోన్యంగా ఉన్న కుటుంబం మాది

- కావాలనే కుట్రలు చేసి.. తప్పుడు కేసు నమోదు చేశారు, - నన్ను ఆర్థికంగా నష్టపరచాలని మా బాబాయే ఆడుతున్న నాటకం

- నాతో బయానా కట్టించి..వేరొకరికి అమ్మకం, - ఇది న్యాయమా అని ప్రశ్నిస్తే..సంతకాలు ఫోర్జరీ అంటున్నారు

- ఎంతటి న్యాయపోరాటానికైనా సిద్ధం.... నాపై తప్పుడు కేసులు పెట్టారు.

- విలేకరుల సమావేశంలో బాధితుడు విడికంటి రాజశేఖర్ రెడ్డి

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



తమది ఎంతో అన్యోన్యమైన కుటుంబం అని, అంతటి మంచి కుటుంబాన్ని తమ బాబాయి మిడికంటి చినవెంకట రెడ్డి కావాలని విచ్ఛిన్నం చేయాలని తనపై తప్పుడు కేసులు పెట్టిస్తున్నాడని ఓ బాధితుడు వాపోతున్నాడు. మంగళవారం కూసుమంచి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మంరూరల్ మండలం, ముత్తగూడెం గ్రామపంచాయతీ పరిధి, గొల్లగూ డెంకు చెందిన మిడికంటి రాజశేఖర్ రెడ్డి, తన సొంత పెద్దమ్మ, మిడికంటి దమయంతి, పెద్దనాన్న మిడికంటి అబ్బిరెడ్డిలకు కూసుమంచి మండలం, జక్కేపల్లి గ్రామంలో గల సర్వేనంబర్ 718/ఆ1, 946,950/ఆ, 950ఈ లలో గల 3ఎకరాల11గుంటల వ్యవసాయ భూమి ఉంది. అట్టి భూమిని దమయంతి, అబ్బిరెడ్డిలు రాజశేఖర్ రెడ్డికి ఎకరం రూ.10లక్షల చొప్పున అమ్మేందుకు సిద్దమై తన వద్ద బయానా పత్రం రాయించుకుని ముందుగా రూ.10లక్షలు నగదు రూపంలో, రూ.19లక్షలు బ్యాంకు నుంచి చెల్లించడం జరిగిందని తెలిపారు. ఈ అగ్రిమెంట్ 2022వ సంవత్సరం జూలై 4వ తేదీన జరిగిందని, ఇంకా మిగిలిన రూ.2లక్షల 10వేలు చెల్లిస్తే తనపేరున రిజిస్ట్రేషన్ చేయిస్తామని ఆన్నాడు. అంగీకరించారని తెలిపారు. ఈ క్రమంలో ఖమ్మంరూరల్ మండలం సీపీఐ నాయకుడు మిడికంటి చినవె ంకటరెడ్డి చొరవ తీసుకుని, తనపై కక్షకట్టి పెద్దమ్మ దమయంతి, అబ్బిరెడ్డిలను మాయమాటలతో తనవైపు మలచుకుని బయానా అగ్రిమెంట్ లో సంతకాలు ఫోర్జరీ అని, డబ్బులు కూడా తమకు ఇవ్వలేదని అబద్ధం ఆడుతూ తనపైనే తప్పుడు కేసు నమోదు చేయించారని ఆరోపించారు. అదే భూమిని వేరేవాళ్లకు అమ్మి, రిజిస్ట్రేషన్ చేస్తుండగా తాను ప్రశ్నిస్తే కేసులు నమోదు చేయిస్తున్నారని వాపోయాడు. దీనంతటికీ కారణం తన బాబాయేనని, తమ కుటుంబం ఎంతో ప్రేమానురాగాలతో, అన్యోన్యంగా ఉండే వారమని, తన బాబాయికి ఇద్దరు కూతుళ్ల వివాహాలకు తాను, తన భార్య కాళ్లు కడిగి కన్యాదానం చేశామని, ఇంత చేసినా మా బాబాయి దుర్బుద్ధితో తమపై కక్షకట్టి వయసు పై బడిన తమ పెద్దమ్మ, పెదనాన్నలతో అబద్ధం ఆడిస్తున్నాడని వాపోయాడు. ఇప్పటికైనా తనకు ముందుగా జరిగిన భూమి బయానా అగ్రిమెంట్ ప్రకారం తనకు న్యాయం చేయాలని విలేకర్ల ద్వారా అధికారులు న్యాయం చేయాలని ఆయన తెలిపారు.

---

# విగ్రహావిష్కరణ విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

## -టిడిపి. పట్టణ అధ్యక్షులు బొల్లెపల్లి శ్రీనివాసరావు

**వైరాసూర్యమేజర్ న్యూస్::-**




వైరా మండలం ఖానాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వవి ఖ్యాత నటసార్వభౌమ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 21- 06- 2025 న "విగ్రహం ఆవిష్కరణ" మహోత్సవానికి తరలివచ్చిన కార్యక్రమానికి దిగ్విజయం చేసిన రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, మండల నాయకులు, వివిధ అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు వైరా నియోజకవర్గ ఇన్చార్జి చెరుకూరి చలపతిరావు మరియు వైరా మండల అధ్యక్షులు టిడీపి.మండల కార్యదర్శి గాలి రామకృష్ణ వైరా పట్టణ అధ్యక్షులు బొల్లెపల్లి శ్రీనివాసరావు, ఖానాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కట్ల రంగారావు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు చింతల శ్రీనివాసరావు పట్టణ ఉపాధ్యక్షులు పమ్మి అర్జున్ రావు బోడేపూడి మురళి,పాసంగలపాటి శ్యామ్ సుందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

---

# పల్లెటూరు మైహిళామనలు తమ పంటలను చిరుధాన్యాలను వ్యాపార సామర్థ్యాన్ని పెంచుకోండి..

## -ఇందిరా క్రాంతి సెల్ఫీ హెల్ప్ గ్రూప్ సభ్యులకు మంచి అవకాశం..

**సింగరేణి సూర్య మ్యూజిక్ న్యూస్**



సింగరేణి కారేపల్లి జూన్ 24 ) సింగరేణి మండలం ఖమ్మం జిల్లాలోని గ్రూప్ సభ్యులు రాబోయే కాలంలో ముందులో వ్యాపారం బాగా సాగుతుందని సింగరేణిలోని ఇందిరా క్రాంతి పదకం సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు తెలియచేయునది మన మండలంలో మీరు పండించిన పంటలు మంచి నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు అనగా నాణ్యమైన సిరి ధాన్యాలు అనగా జొన్నలు సజ్జలు ఉలువలు మక్కజన్న పిండి కందులు పెసలు బొబ్బర్లు మంచి రకం మీ దగ్గర ఉన్నట్లయితే వీటి ద్వారా తయారుచేసిన ప్రాసెస్ పిండి కానీ రవ్వగాని వాటిని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇందిరా మహిళ శక్తి ద్వారా కార్యక్రమం ద్వారా మహిళలు పండించిన పంటలు లేదా మంచి రకమైన వెజ్ నాన్ వెజ్ పచ్చళ్ళు పాల ఉత్పత్తులు ద్వారా తయారుచేసిన స్వీట్స్ మరియు పిండి వంటలు మొదలగు ఉత్పత్తులు ఖమ్మంలో మన సంస్థ నడపబడుచున్న ఖమ్మం మహిళా మార్ట్ లో ఈ ఉత్పత్తులన్నీ వారు అమ్ముతారు మీ తరపున వారే స్వయంగా పబ్లిసిటీ చేసి మీ ఉత్పత్తులను అమ్మి మీకు రావలసిన డబ్బులను మహిళా సమాఖ్య ద్వారా చెల్లిస్తారు అదేవిధంగా అటవీ యేతర ఉత్పత్తులైనటువంటి తేనే,కుంకుడు కాయలు, చింత పండు, వేప నూనె, నేలవేము శతావరి బంక, కొండ చీపుర్లు ఇస్తారా ఆకులు ఇతర అటవీ ఏతర ఉత్పత్తులను కూడా మీ దగ్గర నుంచి సేకరించి వాటిని ఖమ్మం మహిళా మార్ట్ ద్వారా ప్రజలకు అమ్మి మీకు డబ్బులు ఇవ్వబడును. అదేవిధంగా వ్యవసాయేతర ఉత్పత్తులు కూడా సరుపు సబ్బులు అగరవత్తులు కొవ్వొత్తులు ఇతర అల్లికలు బంజారా ఉత్పత్తులు మీరు డైరెక్ట్ గాగా అమ్ముకుంటున్న ఏ వస్తువులైనా సరే మాకు తెలియపరచినట్లయితే వాటిని కూడా మేము అమ్మకం చేసి మీ దగ్గర కొనుగోలు చేసిన డబ్బులను తిరిగి మీకు ఇవ్వబడును కావున సింగరేణి మండలం లోని ఇందిరా క్రాంతి పదం స్వయం సహాయక సంఘాలు మరియు సభ్యులు ఈ అవకాశమును ఉపయోగించవ లసిందిగా కోరుచున్నాము. మహిళను మనకు కావాల్సినటువంటి వస్తువులు తీసుకోవాలనుకుంటే తప్పనిసరిగా చక్కటి అవకాశం ఉన్నప్పుడు వ్యాపారం చేసుకుని బాగుపడాలని ప్రభుత్వ యొక్క అభిలాష..ఇట్లు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ సింగరేణి మండలం.

# అంతర్జాతీయ మాదక ద్రవ్యం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

అంతర్జాతీయ మాదక ద్రవ్యం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో న్యూ విజన్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కాలేజ్ లో మాదకద్రవ్యాల వాడకంతో కలిగే నష్టాలపై ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని అన్నారు.కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, ఆర్ ఐ సాంబశివరావు, ఎస్సై రవి,సాగర్ పాల్గొన్నారు.

# తాళ్లూరు కృష్ణారావు మొదటి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన నాయకులు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూన్ 24) కారేపల్లి గ్రామంలోని ఉపాధ్యాయుడు తాళ్లూరి శేషయ్య గారి కుమారుడు తాళ్లూరి కృష్ణారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దుగ్గినేని శ్రీనివాసరావు,రావూరి శ్రీనివాసరావుకృష్ణారావు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో నివాళులర్పించిన నాయకులు కారేపల్లి పట్టణానికి చెందిన తాళ్లూరి కృష్ణారావు మృతి చెంది సంవత్సరం అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమస్మరణ కార్యక్రమంలో కారేపల్లి పట్టణానికి చెందిన పలువురు నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గొని నివాళులర్పించారు.సోమవారం ఖమ్మం పట్టణంలో రెస్టిన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో కృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,మాజీ సొసైటీ చైర్మన్ తోటకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కాగా కృష్ణారావుగా తేడాది అనారోగ్యంతో మృతి చెందారు.

# పురపాలక సంఘ సమీక్ష సమావేశం.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



100 రోజుల కార్యాచరణ ప్రణాళికాలో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీ లోని మెప్మా విభాగపు సిబ్బంది మరియు 23 వార్డుల రిసోర్స్ పర్సన్ తో మంగళవారం మున్సిపల్ కార్యలయం లో వివిధ అంశాల పై మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించటం జరిగినది.ఈ సమావేశంలో స్వయం సహాయక సంఘలకు బ్యాంక్ లింకేజీ ఋణాలు కు సంబంధించి పట్టణంలో 62 స్వయం సహాయక సంఘలకు 10 కోట్ల 56 లక్షలు లక్ష్యముకు గాను నేటికి 24 స్వయం సహాయక సంఘలకు 3 కోట్ల 86 లక్షలను మంజూరు చేయటం జరిగినది అని కొత్త సంఘాల ఏర్పాటుకు సంబంధించి 5 సంఘాల 50 మంది సభ్యులు లక్ష్యముకు గాను నేటికి 3 కొత్త సంఘాలు 30 మంది సభ్యులను గుర్తించటం జరిగినది.వీధి వ్యాపారుల 22 సంఘాలకు ఏర్పాటు లక్ష్యముకుగాను నేటికీ 4 సంఘాలను గుర్తించి తదుపరి ప్రక్రియ కొరకు బ్యాంక్ సమర్పించనైనది. మరియు మరొక 6 సంఘాల ఏర్పాటు సభ్యులను గుర్తించటం జరుగుతుంది. స్వయం సహాయక సంఘల సభ్యులకు తడి చెత్త మరియు పొడి చెత్త వేరుచేయుటం కొరకు 6 వార్డులలో అవగాహన కల్పించటం జరిగినది. అదేవిధంగా పై తెలిపిన అంశాలలో మిగిలిన లక్ష్యాలను నిర్ణీత గడువులలో పూర్తి చేయుటకు ఈ నాటి సమీక్ష సమావేశం లో సూచనలు జారీచేయటం జరిగినది అని మున్సిపల్ కమిషనర్ తెలియజేసినారు.ఇట్టి సమీక్ష సమావేశంలో మెప్మా విభాగపు సి. ఓ. లు మరియు 23 వార్డుల రిసోర్సు పర్సన్లు పాల్గొన్నారు.

# వన మహోత్సవం సందర్భంగా బ్లాక్ ప్లాంటేషన్ క్రింద పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు**
**-ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై సీఎస్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**












**ఖమ్మం (సూర్య బ్యూరో):**
వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బ్లాక్ ప్లాంటేషన్ క్రింద పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యా వరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కలెక్టరేట్ నుంచి పాల్గొ న్నారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్లు, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, టీబీ ముక్త్ భారత్, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ లతో సీ.ఎస్., అటవీ పర్యావరణ శాఖ మంత్రి చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సి.ఎస్. మాట్లా డుతూ పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు పూర్తి అయ్యేటట్లు చూడాలని అన్నారు. జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై సమీక్షించాలని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి నియంత్రించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జూన్ 21 నాటికి రెవెన్యూ సదస్సులను పూర్తి చేసుకున్నామని, ఖమ్మం జిల్లాలో 73 వేల 463 దరఖాస్తులను స్వీకరించామని అన్నారు. దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసి నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. గత 3 సంవత్సరాల పాటు సీజనల్ వ్యాధులు వచ్చిన ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా ఖమ్మం జిల్లాలో అమలు అవుతుందని అన్నారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా మొబైల్ టీం పెంచి త్వరితగతిన అవసరమైన వారికి పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. వైద్య కళాశాలకు సంబంధించి మెడికల్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టి ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద నాటే ప్రతి మొక్క జియో టాగింగ్ చేసి ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రఘునాథ పాలెం, తిరుమలాయ పాలెం మండలాలలో 15 ఎకరాల ఖాళీ స్థలంలో బ్లాక్ ప్లాంటేషన్ క్రింద మియావాకి విధా నంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ లో అవసరమైన మొక్కలు నాటేందుకు గుంతల తవ్వకం ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని, మధ్యలో వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేయాలని, అర్బన్ పార్క్ లాగా తయారు చేయాలని కలెక్టర్ సూచి ంచారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం సంబంధించిన రిపోర్ట్ పకడ్బందిగా అందించాలని అన్నారు. వైరల్ ఫీవర్ ఉన్న ప్రతి ఒక్కరికీ తప్పని సరిగా డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రతి రోజు ఎన్ని పరీక్షలు జరుగుతున్నాయో ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి కూడా పక్కా సమాచారం అందేలా ఆదేశాలు జారీ చేయాలని, ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పక్కాగా జరగాలని అన్నారు.

టీబీ ముక్త్ భారత్ లో నిర్దేశిత లక్ష్యం ప్రకారం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డీపీఓ ఆశాలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఈ.డి. హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ లు నరసింహా రావు, రాజేందర్ గౌడ్, హార్టికల్చర్ అధికారిణి అనిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీచాటుకున్న చెరుకుమల్లి

**-తమ్మినేని చేతుల మీదుగా దొరికిన సెల్ ఫోన్ అందజేత**



**వైరా సూర్య మేజర్ న్యూస్:**
జూన్ 19వ తేదీ రాత్రి 10:30 గంటలసమయంలో సిపిఐ(ఎం) కొణిజర్ల మండలకార్యదర్శిచెరుకుమల్లి కుటుంబ రావు చిన్నమునగాల గ్రామం నుంచి ఖమ్మం వెళ్తుండగా చిన్నగోపతి గ్రామం దాటిన తర్వాత రోడ్డుపై పడి ఉన్న కొత్త సెల్ ఫోన్ దొరికింది. ఫోన్ నెంబర్ల ఆధారంగా ఫోను ఎవరిదో కనుగొనగా అమ్మపాలెం గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ అనే వ్యక్తిదని తెలియగా చెరుకుమల్లి కుటుంబరావు వారితో ఫోన్లో మాట్లాడి వారికి సమాచారం ఇచ్చినారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) వైరా పట్టణం, కొణిజర్ల మండలాల పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతున్న వైరాలోని మిట్టపల్లి ఫంక్షన్ హాల్ కు రమ్మని సమాచారం ఇచ్చారు. రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభానికి విచ్చేసిన సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం చేతుల మీదుగా సెల్ ఫోన్ అందజేశారు. దొరికిన సెల్ ఫోన్ అందజేసి నిజాయితీ చాటుకున్న సిపిఐ(ఎం) కొణిజర్ల మండలం కార్యదర్శి చరుకుమల్లి కుటుంబరావును పార్టీ శ్రేణులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సీనియర్ నాయకులు ధుళిపాళ్ళ వెంకటేశ్వర్లు, కొప్పుల కృష్ణయ్య, మచ్చా మణి తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన అర్షియా.

**– అభినందన తెలియజేసిన ఉపాధ్యాయులు ,విద్యార్థులు.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం( రాజీవ్ గాంధీ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం) ప్రకటించిన ట్రిపుల్ ఐటీ ఫలితాలలో స్థానిక విశ్వశాంతి విద్యాలయం విద్యార్థిని ఎండి. అర్షియా సీట్ సాధించింది. ఈ సందర్భంగా సోమవారం విశ్వశాంతి విద్యాలయం యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులుకలసి అర్షియాతో పాటు ఆమె తల్లి రాబియాను శాలువా, పుష్పగుచ్చంతో సత్కరించారు. అర్షియా మాట్లాడుతూ ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో తాను 569 మార్కులు సాధించినట్లు తెలిపారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూతమ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు గత మూడు సంవత్సరాలుగా వరుసగా ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించడం ద్వారా హ్యాట్రిక్ చేశారని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం అర్షియ ,గత సంవత్సరం బిందు హాసిని , అంతకుముందు సంవత్సరం సాదియా ట్రిపుల్ లో సీటు సాధించడం జరిగిందన్నారు.

# విద్యా హక్కు చట్టాని పటిష్టంగా అమలు చేయాలి

**– ఫీజులు నియంత్రణపై విద్యాశాఖ నిఘ కరవు.**
**– ఏఐఎస్ఎఫ్ ఆందోళనతో దిగి వచ్చిన అధికారులు.**
**–నారాయణ విద్యాసంస్థల బుక్స్,యూనిఫామ్ గౌడౌన్స్ సీజ్.**






**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా ఫీజులు దోపిడీకి పాల్పడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు తనిఖీలు శూన్యమనీ విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ రంగురంగుల బ్రోచర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను బురిడీ కొట్టిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి అధ్యక్షులు మదుపల్లి లక్ష్మణ్ ప్రభుత్వం డిమాండ్ చేశారు, మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో రెండు రోజులుగా నారాయణ విద్యాసంస్థల అధిక ఫీజులు తగ్గించాలని ఆందోళన నిర్వహించగా అధికారులు దిగివచ్చి నారాయణ విద్యాసంస్థలపై సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి నక్క రాజేశ్వరరావు ఆధ్వర్యంలో గోడౌన్స్ ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు పేరుతో వసూలు దందా కొనసాగిస్తున్నారన్నారు విద్యను అంగడి సరుకుగా మార్చేసి అడ్మిషన్ తీసుకోవాలంటే డొనేషన్లు బుక్స్ కు సపరేటు యూనిఫామ్ కు సపరేట్ అని ఐఐటి ఫౌండేషన్ కు వేరే ఫీజు అని ఇలా రకరకాల కోర్సులు బ్రోచర్స్ తో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నా అయినా ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తుందే తప్ప ఫీజులు నియంత్రించడంలో వైఫల్యం చెందిందన్నారు పేద విద్యార్థి తల్లిదండ్రులను ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఆసరాగా చేసుకొని కాసులు వసూలుకు పాల్పడుతున్న విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి అక్రమా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజులు వివరాలను నోటీసు బోర్డులో ఉంచాలి విద్య హక్కు చట్టం ప్రకారం విద్యకు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ ఎస్టీ బీసీ వికలాంగులు పేదల వర్గాల విద్యార్థులకు 25% పీజి రాయితీ ఇవ్వాలని ఇది ఏ కోశానా అమలు జరగడం లేదన్నారు జీవో నెంబర్ 42, 2010 ప్రకారం డొనేషన్లు క్యాప్టేషన్ ఫీజులు వసూలు చేయరాదని ఆట స్థలం తప్పనిసరిగా మున్సిపాలిటీ పరిధిలో 1000 చదరపు మీటర్లు ఉండాలని నిబంధనలు ఉన్నా ఆ నిబంధన తుంగలో తొక్కి తముష్టానుసారంగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ మాత్రం నిమ్మకు నిరత్తినట్టుగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు నారాయణ విద్యాసంస్థలు ఒక ఇల్లును తీసుకొని అందులో బుక్స్ యూనిఫామ్ స్పోర్ట్స్ డ్రెస్సులు షూస్ ఇంకా కొన్ని రకాల వస్తువులను గోడౌన్స్ లో పెట్టి లక్షల రూపాయల దందాను నడుపుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులకు మాత్రం అంటి అంటనట్టుగా వివరించడం చాలా బాధాకరం అన్నారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై దాడులు నిర్వహించి పర్మిషన్ లేనటువంటి విద్యాసంస్థలను తక్షణమే సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు శివ నాయక్ వంశీ మనోజు ఏఐఎస్ఎఫ్ సత్తుపల్లి పట్టణ నాయకులు అన్నవరపు ఉపేంద్ర రామకృష్ణ దేవేందర్ రామ్ చరణ్ పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం... సీఎం రేవంత్ రెడ్డి



**-18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల రూపాయలు**

**-రైతు భరోసా విజయోత్సవ సభ కార్యక్రమానికి కూసుమంచి రైతు వేదిక నుంచి హాజరైన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.హైదరాబాద్ లో మంగళవారం ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీఎస్ కె. రామకృష్ణారావు లతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హాజరయ్యారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 70 లక్షలకు పైగా రైతులకు కోటి 49 లక్షల పైగా ఎకరాలకు ప్రభుత్వం 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు జమ చేసిన నేపథ్యంలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానని, అండగా నిలిచిన తెలంగాణ రైతాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూమి కోసం భుక్తి కోసం రైతాంగ పోరాటాలు జరిగాయని, భూమి చుట్టూ మన జీవితం ముడిపడి ఉందని అన్నారు. వ్యవసాయం దండగ పరిస్థితి నుంచి వ్యవసాయం పండుగ చేయాలని గతంలో డాక్టర్ వైయస్సార్ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తు అందించడంతో పాటు పెండింగ్ విద్యుత్ బకాయిలను రద్దు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రైతాంగం మాత్రమేనని, రైతులు, మహిళలు, తెలంగాణ ఉద్యమ కారులు, విద్యార్థులే తమ ప్రాధాన్యత అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల 35 వేల 964 మంది రైతులకు 20 వేల 617 కోట్ల రూపాయలు వారి ఖాతాలలో జమ చేసి రెండు లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసి దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజున రైతులను రుణ విముక్తి చేశామని అన్నారు. కొనుగోలు ప్రభుత్వ పరిధిలోని అంశం కాదని గత పాలకులు బాధ్యత నుంచి తప్పుకుంటే, ప్రజా ప్రభుత్వం రైతులు పండించిన చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడమే కాకుండా సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అందించిన భరోసా మేరకు తెలంగాణ రైతాంగం వరి పండించడంలో పంజాబ్, హర్యానా రాష్ట్రాలను దాటిందని, 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించిందని, గతంలో తాళ్ల పేరుతో రైతులకు 10 కిలోల వరకు కటింగ్ చేసే వారని, నేడు ఆ దోపిడినీ తమ ప్రభుత్వం పూర్తిగా నిలువరించిందని, రైతులకు మద్దతు ధర 48 గంటల్లో జమ





చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. 18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసిందని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం క్రింద క్యాంటీన్, పెట్రోల్ బంక్, రైస్ మిల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, ఆర్టీసీ సంస్థలో అద్దె బస్సులు వంటి అనేక వినూత్న వ్యాపారాలను మహిళలతో ప్రారంభిస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని, హైదరాబాదులో శిల్పారామం దగ్గర నాలుగు ఎకరాల స్థలం కేటాయించి మహిళా స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి చేసే వస్తువులు అమ్మకానికి షాపులు ఏర్పాటు చేశామని, ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల చేతిలో పెట్టామని, ఏక రూప దుస్తులను మహిళా సంఘాలతో కుట్టిస్తున్నామని అన్నారు. గోదావరి, కృష్ణా నది జలాలపై చర్చకు ప్రతిపక్ష నాయకులు ముందుకు రావాలని, అసెంబ్లీలో చర్చకు స్పీకర్ కు లేఖ రాస్తే వెంటనే శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి అసెంబ్లీను సమావేశ పరుస్తారని అన్నారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, రాబోయే రోజుల్లో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తామని అన్నారు. లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతుల ఖాతాలో జమ చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన గొప్ప కార్యక్రమం అని, వ్యవసాయానికి ఉచిత కరెంట్, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించాలని మద్దతు ధర, బ్యాంకుల ద్వారా ప్రయార్టీ సెక్టార్ క్రింద రైతులకు రుణాలు పంపిణీ చేయడం, హరిత విప్లవం వంటి అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ చేసిందని, రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. గత పాలకులు రైతులకు అందించే డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ, మద్దతు ధర, బోనస్, వడ్డీ





లేని రుణాలు, పంట నష్టపరిహారం వంటి అనేక సంక్షేమ పథకాలను రద్దు చేసి కేవలం అరకొర రైతు బంధు కార్యక్రమం నిర్వహించిందని, తమ ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు చేస్తూనే మిగిలిన సంక్షేమ కార్యక్రమాలను కూడా చేపట్టిందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నామని, మన పథకాలను ఇతర రాష్ట్రాల పాలకులు పరిశీలిస్తున్నారని, రైతాంగం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని రాజీవ్ గాంధీ సూచనల మేరకు ఉత్తమ పాలన సాగుతుందని అన్నారు. రైతు భరోసా నిధులు జమ అయ్యాయని తెలంగాణ రైతాంగం చేసుకుంటున్న సంబరాలలో తాము భాగస్వామ్యం అవుతున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు తెలంగాణ రాష్ట్రంలో 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణ మాఫీ పూర్తి చేశామని మంత్రి గుర్తు చేశారు. పంట కాలానికి పెట్టుబడి సహాయం అందించాలనే లక్ష్యంతో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని, దీనికి సహకరించిన ఆర్థిక శాఖ మంత్రివర్యులు డిప్యూటీ సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి రైతు వేదిక నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రైతు వేదిక లోని రైతులనుద్దేశించి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 3 లక్షల 53 వేల మంది రైతులకు 430 కోట్ల రైతు భరోసా నేటితో పూర్తయిందని, రైతుకు పెట్టుబడి సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. రైతు భరోసా సహాయంతో పాటు వ్యవసాయం లాభసాటిగా జరగాలని అన్ని రకాల మద్దతు ప్రభుత్వం రైతులకు అందిస్తుందని, అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ఎక్కడైనా రైతులకు ఎటువంటి సమస్యలు వచ్చినా మండల అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకొని రావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో వానాకాలం దాదాపు 6 లక్షల 7 వేల ఎకరాల పంట సాగు జరుగుతుందని, దీనికి అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, మండల వ్యవసాయ అధికారిణి అనురాధ, వ్యవసాయ విస్తరణ అధికారి సరిత, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి ...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,-భూ నిర్వాసితులతో చర్చలు జరపాలి, -మున్నేరు రిటైనింగ్ వాల్ పనుల పురోగతి, భూ నిర్వాసితులకు ఇవ్వనున్న ప్రభుత్వ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



మున్నేరు నది కిరువైపులా చేపట్టిన రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతి, భూ నిర్వాసితులకు పోలేపల్లి వద్ద కేటాయించనున్న ప్రభుత్వ స్థలాన్ని మంగళ వారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ కరుణగిరి, రాజీవ్ గృహకల్ప, పోలేపల్లి వద్ద క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రిటైనింగ్ వాల్, డ్రెయిన్, రోడ్డు నిర్మాణాలు, పరిహార భూమి అభివృద్ధి పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎర్త్ వర్క్ 41 శాతానికి పైగా, సిమెంట్ కాంక్రీట్ పనులు 32 శాతం మేర పూర్తయినట్లు, నగరం నుండి వివిధ డ్రెయిన్ల నుండి వచ్చే వరద నీరు నిర్వహణ గురించి, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి చర్యల గురించి అధికారులు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నదికి ఇరువైపులా ఎనిమిదిన్నర కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలో మీటర్లు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాల్సి ఉందని, దీని కోసం 138 ఎకరాల పట్టా భూమి సేకరించాల్సి ఉందని తెలిపారు. ప్రభుత్వ భూమి, అభ్యంతరం లేని చోట్ల పనులు జరుగుతున్నాయని అన్నారు. పోలేపల్లి రెవెన్యూ గ్రామంలో అందుబాటులో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు 300 ఎకరాల ప్రభుత్వ భూమిని అన్ని విధాల అభివృద్ధి చేసి, భూ నిర్వాసితులకు పరిహారంగా అందించేలా ఒప్పించాలని కలెక్టర్ అన్నారు. పరిహారంగా ఇవ్వనున్న భూమిని చదును చేసి, ప్లాట్లుగా విభజించి, రోడ్లు, ప్రభుత్వ పరంగా అన్ని సదుపాయాల కల్పన చేసి, భూ విలువ గురించి భూ నిర్వాసితులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఇప్పటి వరకు 70 ఎకరాల వరకు భూములు ఇవ్వడానికి పట్టాదారులు ఒప్పుకున్నట్లు, మిగతా వారితో చర్చలు జరిపి ఒప్పించాలని కలెక్టర్ తెలిపారు.మున్నేరు వరదలతో నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మున్నేరు వరదలకు పై నుండి వచ్చే ఆకేరు తదితర నీటి మట్టాలను, ప్రవాహ ఉధృతులను ఎప్పటి కప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో జలాశయాలు, నదుల నీటి మట్టాలపై ప్రతిరోజు నివేదిక ఇవ్వాలని, ప్రమాద స్థాయినీ ముందస్తుగానే సమాచారం





ఇచ్చినచో, ప్రభావిత ప్రాంతాల ప్రజల తరలింపు ప్రక్రియతో నష్టం జరగకుండా చర్యలు చేపట్టవచ్చని కలెక్టర్ అన్నారు. ఇర్రిగేషన్ అధికారులు ఈ దిశగా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ అనన్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహశీల్దార్లు సైదులు, రాంప్రసాద్, ఇర్రిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## -మాదకద్రవ్యాల నివారణా వారోత్సవాల పోస్టర్లను విడుదల చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం క్రైమ్, సూర్య, (మేజర్ న్యూస్)-**
యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధన కోసం కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ అవగాహనా వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఆయన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య ప్రభావాలు, ఆర్థిక, సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ జిల్లా పోలీసు శాఖ తరపున నిత్యం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు బానిసలై తమ అమూల్య జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు. మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటివి తీసుకుంటే ఆరోగ్యంపై పడే హానికర ప్రభావాలతో పాటు ఆర్థిక నష్టాలు, సమాజంలో గుర్తింపు గౌరవం ఉండదని తెలిపారు. ఈ డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు. యవత, విద్యార్థులు మత్తు పదార్థాలకు, గంజాయికి దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానానికి వెళ్లాలని కోరారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే వెంటనే పోలీసులు వారికి సమాచారం అందించాలన్నారు. అనంతరం మిషన్ పరివర్తన్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల సమాజ నిర్మూలనే లక్ష్యంగా తయారు చేసిన పోస్టర్లను ఆవిష్కరించి డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పోరాడలన్నారు. డ్రగ్స్ నిర్మూలన సోల్జర్ గా నమోదు చేసుకోవడానికి లింక్ ద్వారా నమోదు చేసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వన్ టౌన్ సీఐ కరుణాకర్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి, అశ్వారావుపేట సీఐ నాగరాజు రెడ్డి, ఆర్ఐలు నరసింహారావు, కృష్ణారావు పాల్గొన్నారు.

# అవగాహన రాహిత్యమే.. అనర్థాలకు మూలం

## - డ్రగ్స్ రహిత సమాజం కోసం పోరాటం చేయాలి

## - త్రీటౌన్ సీఐ శివప్రసాద్



**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-**
యువత, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు తమకంటే పై స్థాయిలో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకొని వారి కంటే ఉన్నతంగా ఎదిగేందుకు ముందుకు సాగాలని త్రీ టౌన్ సీఐ శివప్రసాద్ సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్య నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, డిఎస్పి అబ్దుల్ రెహమాన్ సూచన మేరకు మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గంజాయి, డ్రగ్స్ వాడకం వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులు యువత గుర్తించాలని సూచించారు. తాత్కాలిక ఆనందాల కోసం యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. యువత ఎలాంటి తప్పుడు దారుల్లో వెళ్ళవద్దని ఆయన తెలిపారు. గంజాయి, డ్రగ్స్ సేవించడం వల్ల విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయి ఏం




చేస్తున్నామో...? ఎందుకు చేస్తున్నామో...? తెలియని పరిస్థితులు ఎదురవుతాయని అన్నారు. గంజాయి డ్రగ్స్ వినియోగం విక్రయంపై గట్టి నిఘా ఉందని అన్నారు. విద్యార్థుల, యువకుల తల్లిదండ్రులు వారి పిల్లలను ఒక కంట కనిపెడుతూ ఉండాలని సూచించారు.
అవగాహన కార్యక్రమం అనంతరం పలువురు స్వచ్ఛందంగా డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో తాము పాలు పంచుకుంటామని తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ, ఏఎస్ఐ రఘు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన అందరూ బాధ్యతగా తీసుకోవాలి

## అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు అన్నారు







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక %ూ=% జూనియర్ కాలేజ్, ఇందిరా నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో స్లోగన్ రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. నినాద రచన పోటీలలో ప్రతిభ చూపిన విజేతలకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ మత్తు పదార్థాలు అలవాటుపడి యువత తమ మేధాశక్తిని వృథా చేసుకోకూడద౯న్నారు. డ్రగ్స్ ఒకసారి వాడినా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గంజా యి, డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్,




ఫ్యాషన్గా ఎంచుకుంటోందని, దీనిద్వారా విలువైన జీవితాలు నష్టపోతారని ఆయన అన్నారు. సహనం కోల్పోయి ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాలాంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉందని అనా ్నరు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. స్కూళ్లు, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు సమాచారం అందిం చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్విని యోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో TGANB DSP శ్రీధర్,CI విజయ్, ఖమ్మం ఆర్బన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనే ధ్యేయంగా అడుగులు వేద్దాం

## - వన్ టౌన్ ఎస్ఐ విజయ



**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-**
గంజాయి, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా ప్రతీ ఒక్కరూ ముందుకు సాగాలని వన్ టౌన్ ఎస్సై విజయ అన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, డిఎస్పి అబ్దుల్ రెహమాన్ సూచన మేరకు మంగళవారం స్థానిక కొత్తగూడెం బస్టాండ్ ప్రాంగణంలో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ కరుణాకర్, ఎస్ఐ విజయ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ఎలాంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా బాధ్యత గల పౌరులుగా ముందుకు సాగాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ వినియోగం, రవాణా జరిగితే ఆ సమాచారాన్ని తక్షణమే పోలీసులకు అందించాలని, అలాంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అవగాహన కార్యక్రమం అనంతరం డ్రగ్స్ రహిత సమాజానికి తాము సైతం అన్నట్లు విద్యార్థులు ఒక్కొక్కరుగా వచ్చి తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బుల్లయ్య, కానిస్టేబుల్ కామేష్, వన్ టౌన్ పోలీస్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# డిసిసిబి బ్రాంచ్లను ప్రారంభించనున్న తుమ్మల



**వేంసూరు సూర్య**

**మేజర్ న్యూస్**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధ వారం అడసర్లపాడు, కందు కూరు గ్రామాల్లో డిసిసిబి బ్యాంక్ శాఖల నూతన భవ నాలను ప్రారంభించనున్నట్లు డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కందుకూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల సౌబల్యం కోసం ఈ బ్యాంకులను ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ది జగన్ మోహన్ రావు, ఎండి ఫైజుద్దీన్, బొమ్మన బోయిన వెంకటేశ్వరరావు, పుచ్చకాయల సోమిరెడ్డి, కాసర చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# డాక్టరేట్ అందుకున్న ఎస్ జగదీశ్వరరావు



**ఖమ్మం, టౌన్**

**సూర్య న్యూస్**
ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ రచయిత, సంఘసంస్కర్త, హైకోర్టు అడ్వకేట్ శ్రీరాముల జగదీశ్వర్ రావు అత్యంత పురస్కారమైన డాక్టరేట్ ను అందుకున్నారు. శాంతి, సేవా రంగాలలో జగదీశ్వరరావు చేస్తున్న సేవలను గుర్తించిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ ఈ డాక్టరేట్ ను బహుకరించింది. ఆదివారం హైదరాబాదులోని త్యాగరాయ గానసభలో జరిగిన ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో హైదరాబాద్ వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డాక్టర్ ఎం విజయలక్ష్మి చేతులు మీదుగా డాక్టరేట్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు జగదీశ్వరరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, సినీ తారలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 25 జూన్ 2025

# సామ్రాజ్యవాదం నశించాలి... ప్రపంచ శాంతి వర్ధిల్లాలి

**-అమెరికా యుద్ధోన్మదం నశించాలి.. ప్రపంచ శాంతి వర్ధిల్లాలి**
**-మోడీ మౌనం వీడి అమెరికా, దాడులను ఖండించాలి**
**-ఆర్మూజ్ జలసంధి మూసివేత వలన పెట్రోల్ ధరలు పెరుగుతాయి**
**-భారతలో లీటర్ పెట్రోల్ ధర రూ" 120 పెరిగే అవకాశం**
**-సిపిఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు పోన్నం వేంకటేశ్వరరావు**



**వైరా సూర్య మేజర్ న్యూస్:-**

సామ్రాజ్యవాదం, అమెరికా యుద్ధోన్మదం నశించాలని, ప్రపంచ శాంతి వర్ధిల్లాలని, విశ్వ గురువు మనమే అంటూ తనకు తానే ప్రకటించుకున్న మోడీ మౌనం వీడి ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులను ఖండించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు పోన్నం వేంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తూ ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని నిరసిస్తూ సిపిఐ(ఎం) వైరా పట్టణం, కొణిజర్ల మండల కమిటీల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పచ్చిమాసియాలో ఇరాన్ ను లొంగదీసుకుని చమురు సంపదను కొల్లగొట్టేందుకు ఇరాన్ మీద అమెరికా, ఇజ్రాయిల్ దాడులు చేస్తుందని, సామ్రాజ్యవాదం కాంక్షతో అమెరికా చేస్తున్న దుర్మార్గాన్ని ఐక్యరాజ్యసమితి, చైనా, రష్యా ఖండించినా ప్రపంచ విశ్వ గురువు మనమే అంటూ తనకు తానే ప్రకటించుకున్న భారతదేశ ప్రధాని మోడీ ఇంతవరకు నోరు మెదపలేదని విమర్శించారు. భారతదేశంలోని కాశ్మీర్, పంజాబ్, ఈశాన్య ప్రాంతాలలో ఉగ్రవాదులను అమెరికా రెచ్చగొట్టి సమస్యలను సృష్టిస్తుందని ఆరోపించారు. ఇరాన్ మీద అమెరికా దాడి చేసి ప్రపంచ దేశాలపై యుద్ధాన్ని రుద్దాలని ట్రంప్ ప్రయత్నం చేస్తున్నాడని, బాధ్యతారాహిత్యమైన ట్రంప్ దుశ్చర్య వలన ప్రపంచ దేశాలలో పలు రకాల సమస్యలను ఏర్పడతాయని అన్నారు. ఇరాన్ పై అమెరికా దాడులను వ్యతిరేకిస్తూ ప్రపంచవ్యాప్తంగా నిరసనలు చేస్తున్నారని, అమెరికాతోపాటు ఇతర దేశాల్లోని ప్రజలు కూడా ఆందోళనల బాట పట్టి ట్రాంప్ వైఖరిని ఖండించారని అన్నారు. పచ్చిమాసియా యుద్ధం ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు భారీగా పెరుగుతున్నాయని, ఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా దాడితో క్రూడ్ ఆయిల్ ధరలు ఐదు నెలల గరిష్టానికి చేరాయని, హార్మూజ్ జల సంధి మూసివేత నిర్ణయంతో ఒక్క రోజులో చమురు ధర బ్యారెల్ కు 2.7% పెరిగి 79.12 డాలర్లకు చేరింది, రానున్న నెలలో 110 డాలర్లకు చేరుకుంటుందని గోల్డ్ మాన్ స్కాచ్ సంస్థ అంచనా వేసిందని తెలిపారు. హర్మూజ్ జలసంధి నుంచి ప్రపంచానికి అవసరమయ్యే మొత్తం చమురులో 24% పైగా భారతదేశానికి 45 నుంచి 50 శాతం వరకు సరపరా అవుతుందని, రానున్న కాలంలో భారత దేశంలో లీటర్ పెట్రోల్ ధర 120 రూపాయలకు పెరుగుతుందని, ధరలు భారీగా పెరిగి పేద మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గిన సమయంలోనే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ధరలు ఎడా పేడా పెంచింది. ఇప్పుడు ఇరాన్ ఆర్మూజ్ జల సంధి మూసివేత అవకాశంగా తీసుకుని పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా దాడులను ఆపాలని, దౌత్యం ద్వారానే శాంతిని నెలకొల్పాలని, ప్రపంచ శాంతిని కాపాడాలని, సామ్రాజ్యవాదం అమెరికా దాడులపై మోడీ తన వైఖరిని బహిరంగ ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు పి.సోమయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు మేరుగు సత్యనారాయణ, తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, దులిపాళ్ళ వెంకటేశ్వర్లు, వైరా డివిజన్ కమిటీ సభ్యులు మచ్చా మణి, దొడ్డపనేని కృష్ణార్జునరావు, బోయినపల్లి శ్రీనివాసరావు, వైరా పట్టణం, కొణిజర్ల మండలం కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**- రైతు భరోసా సంబురాలలో పాల్గొన్న**
**-మేకల మల్లి బాబు యాదవ్, ఎంపీడీవో రవీందర్**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

రైతులను ఆదుకునేది, రైతాంగ విలువలను కాపాడేది , రైతు కష్ట సుఖాలలో పాలుపంచుకుని నిత్యం రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% మాత్రమే నిలుస్తుందని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. మంగళవారం నాడు కొండాయిగూడెం రైతు కేంద్రంలో రైతు భరోసా సంబురాలు ఘనంగా జరిగాయి. ఈ సంబు రాలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కేవలం కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో గానీ రాష్ట్రంలో గాని అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్, పంటల బీమా పథకం ను కీర్తిశేషులు దివంగత నేత డా: వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం , ప్రారంభించడం జరిగిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఎన్నో అక్రమాలు, అవినీతి జరిగి ధనిక రాష్ట్రమును అప్పులపాలు చేయడం వలన, రాష్ట్రం ఎంత లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా రైతు భరోసా పథకమును ప్రవేశపెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిగ్విజయంగా కేవలం 9 రోజులలో పారదర్శకంగా నేరుగా రైతుల ఖాతాలలో నగదు జమ చేసిందని, ఇలాంటి ప్రజా ప్రభుత్వం ఎప్పుడు లేదని అధికారులు సైతం మాట్లాడుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు 9 వేల కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, దానిలో భాగంగా కామేపల్లి మండలం కు 11986 మంది రైతులకు 18 కోట్ల 15 లక్షల ఎనిమిది వేల మూడువందల తొంబై ఒక్కటి రూపాయలు రైతు భరోసా నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, మండలపంచాయతీ అధికారి పి.ప్రభాకర్ రెడ్డి, పాటి వెంకటయ్య బానోతు నరసింహా నాయక్, మేకపోతుల మహేష్ శీలం పుల్లయ్య, బాదావత్ నాగరాజు, బావ్ సింగ్ దొడ్డ వేణు, ధరావత్ అనురాధ,, శ్రీనివాసరావు శబరి భద్రయ్య, మద్దినేనిరమేష్, వెంకన్న, బండి లక్ష్మీనర్సు, బొమ్మగాని పిచ్చయ్య, ఏఈఓ భాస్కర్ దీపక్, హెచ్ ఓ వేణు మరియు రైతులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# కాంగ్రెస్ అంటేనే రైతు పక్షపాత పార్టీ

**-కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఆదర్శప్రాయం**
**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు పక్షపాత పార్టీ అని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు ఆదర్శనీయమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ స్పష్టం చేశారు. రైతు భరోసా నిధుల విడుదలకు కృతజ్ఞతగా రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, జిల్లా రైతు కన్వీనర్ నల్లమల వేంకటేశ్వరరావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ,జిల్లా, నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు,కార్పొరేటర్లు, డివిజన్ అద్యక్షులు శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ, ఈరోజు మన రాష్ట్ర చరిత్రలో లిఖించదగ్గ రోజని ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని రాష్ట్రాలకు మోడల్ గా మన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని, రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులను విడుదల చేసి, ఇప్పటి వరకు 1కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత మన కాంగ్రెస్ అదేవిధంగా ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఏ ఐ సి సి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , టి పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమా ర్ గౌడ్ , మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేసి,మిఠాయిలు పంచి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐ యన్ టి యు సి, మహిళా కాంగ్రెస్, సేవాదళ్, మైనారిటీ, ఎస్ సి సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, కోటేరు నర్సిరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వేంకటేశ్వరరావు, మాజి యంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య,నగర ఓబీసీ సెల్, ఐ యన్ టి యు సి, ఎస్ టి, మైనారిటీ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్, దేవత్, శంకర్ నాయక్, షేక్ అబ్బాస్ భేగ్,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, పి ఏ సి ఎస్ చైర్మన్ రావూరి సైదుబాబు,చామకూరి వెంకటనారాయణ,దుద్దుకూరి వేంకటేశ్వరరావు, మందడపు లక్ష్మి మనోహర్,కన్నం ప్రసన్నకృష్ణ, తాతా రఘురాం,వాంకుడోత్ దీపక్ నాయక్,విప్లవ కుమార్ పటేల్, గడ్డం వెంకటయ్య,బీరెడ్డి రమేష్, యాసబోయిన శ్రీశైలం,బబ్బూరి నరేంద్ర, కాళంగి కనకరాజు, బోడా శ్రావణ్,జగదీశ్,జాకీర్ హుస్సేన్, యూసఫ్, పర్వత శ్రీనివాస్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, రజి భాయ్, జహీర్ భాయ్, వాసీం,మహమూద్, భూక్యా సురేష్ నాయక్,కందుల శ్రీనివాస్,కొలికపొంగు రమేష్, పాషా , ఖాదర్ బాబు, కలిమెల భద్రం,ఫరీద్ ఖాద్రి, కొత్తపల్లి పుష్ప, కొర్లపాటి అన్నపూర్ణ,దామా స్వరూప,ఊరుకొండ చంద్రిక,చల్లా ప్రతిభారెడ్డి, జ్యోతి, రమాదేవి, ఝాన్సీ, బలుసు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి!

**-ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయ్**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.**

లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉదయం మినిస్టర్ క్వార్టర్స్ లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని కలిసి. రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించగా వారం రోజుల్లో గిరిజన అధికారులను సమావేశ పరిచి సమస్యలను పరిష్కరిస్తామని. హామి ఇచ్చారు. గిరిజన సంక్షేమ గురుకుల%శీ%లో గత 24 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిపై ఉద్యోగం చేస్తున్న 450 మంది నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులకు టైం స్కేల్ ఇంప్లిమెంట్ చేయాలని,12 నెలల జీతాలు అమలు చేయాలని ,450 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, నాన్ టీచింగ్ ఉద్యోగులు ఎవరైనా మరణిస్తే 40,000 వేల తక్షిణ ఆర్థిక సాయం అందించాలి. నాన్ టీచింగ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ 20 లక్షలు అందించాలాని, ఉద్యోగులను రెగ్యులేషన్ చేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు. మంత్రులను వారిలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ నాయక్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు తేజావత్ రాందాస్ నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు. ధరావత్ కిషన్ నాయక్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు జర్పుల రాజ్ కుమార్ నాయక్,ఖమ్మం మహిళా జిల్లా అధ్యక్షురాలు ధారావత్ జ్యోతిబాయ్ , ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి తేజావత్ స్వాతి భాయ్, ఖమ్మం జిల్లా కార్యదర్శి వాంకుడోత్ శేఖర్ నాయక్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు జరుపుల రాజ్ కుమార్ నాయక్, జరుకుల దసరు నాయక్, జరుపుల యేసు కుమార్, భూక్య గోపి నాయక్, బానోత్ దేవేందర్ నాయక్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర మాన్ సింగ్ నాయక్ పాల్గొన్నారు.

# మత రాజకీయాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు నిలబడాలి,కలబడాలి, పోరాడాలి

**-హిందువులు అందరూ బంధువులు అంటూ మత విద్వేష రాజకీయాలు**

**-బనకచర్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి**

**-వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి**

**-సిపిఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకుడు పి.సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్.**




**వైరా సూర్య మేజర్ న్యూస్:**

మత రాజకీయాలకి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు నిలబడాలి, కలబడాలి, తెగించి పోరాడాలని, కమ్యూనిస్టులు పోరాడేది అధికారం కోసం, పదవుల కోసం కాదని, దోపిడి రహిత సమాజం ఏర్పాటు కోసం కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందని సిపిఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకుడు పి.సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక మిట్టపల్లి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వైరా పట్టణం, కొణిజర్ల మండలం సిపిఐ(ఎం) పార్టీ సభ్యులు రాజకీయ శిక్షణా తరగతుల్లో రెండవరోజు ఉదయం "మతం-మతోన్మదం" పాఠ్యాంశం కామ్రేడ్ బండారు రమేష్, సాయంత్రం "పార్టీ నిర్మాణం" పాఠ్యాంశం కామ్రేడ్ పి.సోమయ్య బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పోరేట్ సంస్థలు ప్రయోజనాల కోసం మత రాజకీయాలు చేస్తున్న బిజెపి దేశానికి అత్యంత ప్రమాదకరమైన ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో నడుస్తుందని విమర్శించారు. హిందువులు అందరూ బంధువులు అంటూ విద్వేష రాజకీయాలు చేస్తూ ముస్లింలు, క్రిస్టియన్లు, కమ్యూనిస్టులు శత్రువులు అంటూ మత విద్వేషలను రెచ్చగొడుతుందని, సామ్రాజ్యవాదానికి, బీజేపీ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ 140 కోట్ల ప్రజల భవిష్యత్తును అంధకారం చేస్తుందని, భారతీయుల జీవితాలను ప్రమాదంలోకి నెట్టివేస్తుందని, దోపిడీని కొనసాగించడానికి, రాజకీయ ప్రయోజనాల కోసం మతోన్మాదంతో మత విద్వేషలను రెచ్చగొడుతూ మనిషిని ఉన్మాదిగా మారుస్తుందని అన్నారు. భారతదేశ సరిహద్దు దేశాలలతో శత్రుత్వాన్ని పాటిస్తున్న మోడీ అమెరికాకు ఆప్త మిత్రులుగా ఊడిగం చేస్తున్నారని, పహాల్గాం ఉగ్రవాదుల దాడి అవకాశంగా తీసుకొని ద్వారా ముస్లింలను శత్రువులుగా సృష్టిస్తున్నారని విమర్శిం చారు. భారతదేశంలోని కాశ్మీర్, పంజాబ్, ఈశాన్య ప్రాంతాలలో ఉగ్రవాదులను అమెరికా రెచ్చగొట్టి సమస్యలను సృష్టిస్తుందని ఆరోపించారు. అమెరికా ఉత్పత్తుల దిగుమతులపై సుఖాలు తగ్గించడం వలన వ్యవసాయ రంగం దివాలా తీస్తుందని, రైతుల తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ హిందువులు, ముస్లింల మధ్య ఘర్షణలను సృష్టిస్తూ బిజెపి రాజకీయం చేస్తుందని, ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో దక్షిణ భారతదేశంలో పాగా వేసేందుకు బీజేపీ గట్టిగా ప్రయత్నం చేస్తుందని అన్నారు. గోదావరి జలాలపై ఏపీ ప్రభుత్వం నిర్మించే బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు అన్యాయం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి బనకచర్ల నీటి సమస్యను పరిష్కరించాలని, బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని అన్నారు. ఏడాదిన్నర కాలంగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించక పోవడంతో స్థానిక సంస్థలకు పాలకవర్గాలు లేక గ్రామాల్లో పలు రకాల సమస్యలు తీష్టవేశాయని, కేంద్ర నిధులు రాకపోవడంతో కనిసం బ్లీచింగ్ పౌడర్ కొనడానికి కూడా డబ్బులు లేవని, వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిం చాలన్నారు. దేశంలో నిరుద్యోగం, పేదరికం, అసమానతలు ఆకలి, అధిక ధరలు సమస్యల పరిష్కరించడానికి, బిజెపిని నిలువరించడం, ఓడించడమే ప్రధాన ఎజెండాగా పార్టీ శ్రేణులు పనిచేయాలని సూచించారు. రాజకీయ శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్ గా పార్టీ వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు పోన్నం వేంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు మేరుగు సత్యనారాయణ, తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, మేరుగు రమణ, కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, దుళిపాళ్ళ వెంకటేశ్వర్లు, వైరా డివిజన్ కమిటీ సభ్యులు మచ్చా మణి, దొడ్డపనేని కృష్ణార్జునరావు, బోయినపల్లి శ్రీనివాసరావు, వైరా పట్టణం, కొణిజర్ల మండలం కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం

**- ఇరాన్ పై అమెరికన్ సామ్రాజ్యవాద దురాక్రమణ దాడిని ఖండించండి.**

**- తన మార్కెట్ ను విస్తరించుకోవడం కోసమే అమెరికన్ సామ్రాజ్యవాదులు ఇతర దేశాలపై దాడులు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



ఇరాన్ దేశంపై అమెరికన్ సామ్రాజ్యవాదులు చేసిన యుద్ధ దాడిని ప్రపంచ ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, సిపిఎం, సిపిఐ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఇరాన్ పై అమెరిక, ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా ఈరోజు పాత సెంటర్ వద్ద సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్, సిపిఐ, సిపిఎం సత్తుపల్లి మండల కమిటీల ఆధ్వర్యంలో ట్రంపు దిష్టిబొమ్మ దగ్నం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గంటా శ్రీనివాసరావు, సిపిఎం డివిజన్ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, సిపిఐ మండల నాయకులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ మార్కెట్ ను జయించడం కోసం అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ తొత్తు ప్రభుత్వాలను ఆసరా చేసుకొని మిగతా ప్రపంచ దేశాలపై దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఆసియా ఖండంలో పట్టు సాధించడం కోసం ఇజ్రాయిల్, పాకిస్తాన్,దక్షిణకొరియాలను స్థావరాలుగా ఏర్పరచుకొని తనను ఎదిరించిన దేశాలపై యుద్ధాలు చేస్తుందని వారు అన్నారు. ఒక కుక్కను చంపాలంటే దాన్ని పిచ్చికుక్కగా ప్రచారం చేయాలనే సామెత. ఈ సామెత ఆధారంగా అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ వద్ద అనుబాంబులు ఉన్నాయంటూ గత కొంతకాలంగా గోబెల్స్ ప్రచారం చేస్తూ ఇప్పుడు దాడులకు దిగారని ఆరోపించారు. అమెరికన్ సామ్రాజ్యవాదులకు ఇది వెన్నతో పెట్టిన విద్య అని, గతంలో సద్దాం హుస్సేన్ తదితరులు అందర్నీ కూడా ఈ విధంగా ప్రచారం చేసి చంపాలని కుట్రలు చేసిందని ఆరోపించారు. అను బాంబులు ఉంటే యుద్ధాలు చేయాలనుకుంటే మరి ప్రస్తుతం పాకిస్తాన్ దగ్గర వందల కొలది అనుబాంబులు ఉన్నాయని అమెరికానే చెప్పింది,మరి వారి మీద ఎందుకు యుద్ధం చేయట్లేదని ప్రశ్నించారు? దీని అర్థం అను బాంబులు కాదని తన చెప్పు చేతుల్లో ఉండని దేశాలను ఈ విధంగా బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఒకవేళ ఇరాన్ వద్ద అనుబాంబులు ఉంటే అమెరికా చేసిన దాడులకు ఈపాటికి ప్రపంచ వ్యాప్తంగా రేడియేషన్ పెరగాల్సి ఉండే, కానీ ఇంతవరకు రేడియేషన్ ఏ మాత్రం లేదని యుఎన్ఓ ప్రకటించడాన్ని పట్టి చూస్తే అక్కడ అణు స్థావరాలు లేవని ప్రపంచానికి అర్థమైందని అన్నారు. పాలస్తీనా ప్రజల మీద ఉక్రెయిన్ ప్రజల మీద ఇజ్రాయిల్ దాడులు చేసినప్పుడు నోరు మెదపని భారత ప్రభుత్వం కూడా , తన దేశాన్ని రక్షించుకునే శక్తి ఇరాన్ కి ఉన్నదని నిరూపించుకునేటందుకు ఇజ్రాయిల్ మీద దాడి చేసిన వెంటనే ఆగ మేఘాల మీద మోడీ ప్రభుత్వం స్పందించిన తీరును బట్టి చూస్తే, భారత ప్రభుత్వం కూడా సామ్రాజ్యవాదులకు వంతపాడుతుందనిఅన్నారు అందుకే భారత ప్రభుత్వం ఇజ్రాయిల్ తో దౌత్య సంబంధాలను తెగదెంపులు చేసుకోవాలని డిమాండ్ చేసినారు. ఇజ్రాయిల్ అమెరికన్ సంయుక్త కుట్రతో ఇరాన్ పై దాడి చేయడాన్ని ప్రపంచ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. సామ్రాజవాదుల కుట్రలను, భారత ప్రభుత్వ ద్వంద్వ నీతి పరిపాలనను అర్థం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి శరత్, అఖిల భారత రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు నాగిరెడ్డి, డివిజన్ నాయకులు నడుకుదురు భాస్కర్, బొజ్జ విశ్వనాథ0,వెంకటేశ్వరరావు, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు కుంట కృష్ణ, బాబు, ప్రకాష్ రావు సిపిఎం మండల కార్యదర్శి జాజిరి శ్రీను, టౌన్ కార్యదర్శి కోలికపోగు సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**- ఏ.డి.ఏ ఎస్. విజయ్ చంద్ర**





**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యక రమైన పంటలతో పాటు అధిక దిగుబడులు పొందవచ్చునని మధిర ఏ డి ఏ విజయ్ చంద్ర తెలిపారు. మండల పరిధిలోని మల్లవారం రైతు వేదికలో మంగళవారం రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ద్రవ జీవామృతంతో సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది, పైరు ఏపుగా పెరుగుతుందని వివరించారు. అదే క్రమంలో చీడపీడలను తట్టుకుని వేరు శాతం అభివృద్ధి చెందుతుందన్నారు. రైతులు అధిక దిగుబడుల కోసం ఎరువులు, క్రిమిసంహారక మందులు విచ్చలవిడిగా వాడుతుండడంతో నేల కలుషితమవుతుందన్నారు. దీంతో దిగుబడులు భారీగా పడిపోతున్నాయని పేర్కొన్నారు. అలాకాకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సేంద్రీయ వ్యవసాయానికి జీవ ఎరువులు ,వర్మీ కంపోస్ట్, గోమూత్రం , పుల్లటి మజ్జిగ తో వ్యవసాయం చేయడం వలన భూమిలో సారం పెరగడంతో పాటు దిగుబడులు కూడా పెరుగుతాయని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి కె. సాయిదీక్షిత్ మాట్లాడుతూ వరి పంట కాకుండా కూరగాయల పంటలను పండించే రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ రఘు, వేణు మరియు రైతులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా గ్రామాల్లో పాలన!

**- అర్హులైనవారందరికీ ఇండ్లుకేటాయించాలి.**

**- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ.**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి మండల కేంద్రంలో ఇల్లెందు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి బాణోత్ హరిప్రియ గారి సమక్షంలో పార్టీ ఆఫీసు నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీతో వెళ్లి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపిడిఓ గారికి గ్రామాలలో కల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది గ్రామపంచాయతీలో బిల్లు రాకుండా ఈరోజుకి పరిశుద్ధ పనులు నిలిచివేయబడ్డాయి

అర్హులకు కాకుండా సొంత పార్టీ వారికి ఇల్లు మంజూరు చేస్తున్న నాయకుల ఆగడాలను ఆపి అర్హులకి సొంత ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది గ్రామాలలో పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని ఇంకా పలు గ్రామాల్లో ఉన్న సమస్యలపై ఎంపీడీవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య గారు, ఒడియాల కృష్ణారెడ్డి గారు మల్లెంపాటి శ్రీనివాసరావు గారు మండల నాయకులు కాట్రాల్ రాంబాబు గారు సామ మోహన్ రెడ్డి గారు బట్టు శంకర్ గారు మూడు కృష్ణ ప్రసాద్ గారు మాజీ వైస్ ఎంపీపీ అజ్మీర రాజుగారు మాజీ జటోత్ లూసి ముత్యం రామకృష్ణ గారు అంగడాల అనంతరాములు గారు కంపసాటి సురేష్ గారు కన్నమాల రాంబాబు గారు మంచాల వెంకన్న గారు దుద్దుకూరు రాంబాబు గారు ఆదూరు ప్రసాద్ గారు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
బుధవారం 25 జూన్ 2025

# మధిరలో రైతు భరోసా సంబరాలు

**– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫోటోలకు క్షీరాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు**

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ వ్యాప్తంగా కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా మధిర పట్టణములో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా ఏ. ఏం. సి చైర్మన్ బండారు నరసింహారావు మండల పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ అధ్యక్షతన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఫోటోలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం18 నేలలో రైతు రుణమాఫీ,రైతు భరోసా,రైతు బోనస్లు అందించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని వారు వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి




మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, షేక్ షన్ను,ఆత్మ కమిటీ డైరెక్టర్ అల్లాడి గోపాలరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాటి బండ్ల సత్యంబాబు, కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, చిలువేరు బుచ్చి రామయ్య, జహంగీర్, పత్తిపరపు సంగయ్య, మువ్వ వెంకయ్య బాబు, పులిబండ్ల చిట్టిబాబు, మండల యూత్ కాంగ్రెస్ బుల్లెద్దు రాజేంద్ర, మోదుగు బాబు, కోట డేవిడ్, ఆదూరి శీను, ఎండి రహీం మరియు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

# ఇన్ టెన్సిఫైడ్ టీబి ముక్త్ భారత్ అభియాన్

**– టిబి వ్యాధిపై అవగాహన.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

లంకసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని టేకులపల్లి పంచాయతీలో (ఏ ఏ ఎం)ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో ప్రధానమంత్రి ఇంటెన్సిఫైడ్ టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని డాక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ టీబీ వ్యాధి లక్షణాలను తీసువలసిన జాగ్రత్తలను వివరించారు.టీబీ వ్యాధి నిర్లక్ష్యం చేస్తే ఊపిరితిత్తుల నుంచి ఇతర అవయవాలను ప్రభావితం చేస్తాయని మెదడును ప్రభావితం చేస్తే తలనొప్పి, మతిస్థిమితం కోల్పోవడం వంటి లక్షణాలు కనిపించవచ్చని శరీరంలోని అన్ని అవయవాలపై ప్రభావం చూపుతుందని తెలిపారు.

2 వారాలపాటు దగ్గు ఉంటే తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.ప్రాథమిక దశలోనే గుర్తిస టీబీ వ్యాధి లక్షణాల గురించి వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ



వేణుగోపాల్, పిహెచ్సి లంక సాగర్ సిబ్బంది హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ శ్రీనివాస్, టిబి నోడల్ అధికారి బి. నాగేశ్వర రావు, ఆరోగ్య పర్యవేక్షకులు బసిరుద్దీన్, నిర్మల గారు ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసరావు, మంగతయారు నాగమణి, పుష్ప, రాణి, పంచాయతీ కార్యదర్శి, మెడికల్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ పుల్లమ్మ, అశోక్, తిరుపతమ్మ టీబీ చికిత్స సూపర్వైజర్ వై. సురేష్ టీబీ ల్యాబ్ సూపర్వైజర్ ఆర్ సంజీవ్ కుమార్, నర్సింగ్ శైలజఆశలు, జ్యోతి మహాలక్ష్మి ,పద్మ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

## - సీఐ ముత్తిలింగం

**– మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్దాలకు బానిసలుగా మారి ఆరోగ్యాన్ని, బంగారు భవిష్యత్తుని పాడు చేసుకోవద్దని సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తిలింగం అన్నారు. మాదకద్రవ్యం వినియోగం, విక్రయంపై సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బియ్యం బంజరలో విద్యార్థులకు పోలీసు శాఖ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ ముత్యలింగం హాజరై మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగానికి గురికాకుండా దూరంగా ఉండాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడితే సమాజంలో విలువ, భవిష్యత్తుతోపాటు ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదానికి గురవుతారని వివరించారు. గాంజా, మద్యం, సిగరెట్, గుట్కా కైనీలు వినియోగంతో క్యాన్సర్ వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉంటుందని అన్నారు. విద్యలో రాణించి కు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ సందర్భంగా స్లొగన్స్ కాంపిటేషన్ నందు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సత్యనారాయణ, పోలీసు సిబ్బంది, ఎం ఈ ఓ సత్యనారాయణ, వివి రామారావు, పిఈటి బండి రాము, అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన బోధన అందించాలి

**-తహశీల్దార్ మద్దెల రమాదేవి**



**సూర్య (మేజర్ న్యూస్):**

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యత ప్రమాణలతో కూడిన విద్యను ఉపాధ్యాయులు నేర్పించాలని బోనకల్ తహశీల్దార్ మద్దెల రమాదేవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సంబంధించిన రెండవ జత యూనిఫామ్ క్లాత్ లను మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి టైలర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాభోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం కట్టా సురేందర్ బాబు, ప్రధానోపాధ్యాయులు, టైలర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో పాడి గేదెలు మృతి

**-విద్యుత్ ఘాతంతో చనిపోయిన గేదెలకు నష్టపరిహారం చెల్లించాలి.**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూన్24) సింగరేణి గ్రామానికి చెందిన వ్యవ సాయ రైతు ఇమ్మడి సీతారాములు తన పాడి పశు గేదెలను మేతకు తీసుకువెళ్లగా విశ్వనాధపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో వ్యవసాయ భూములో విద్యుత్ తీగలు కిందపడి ఉండడంతో పాడి గేదలకి విద్యుత్ వైర్లు రెండు పాడి గేదెలకి తగలటంతో విద్యుత్ షాక్ వల్ల అక్కడికక్కడే మృతి చెందాయి. తమ కుటుంబానికి జీవనాధారమైన పాడి గేదెలు చనిపోవడంతో రైతు మనోవేదనకు గురైనాడు. రైతు మనోవేదన ఎవరు కూడా ఆపే పరిస్థితి లేదు.సుమారు రెండు లక్షల రూపాయల పాడి గేదెలను ఎలక్రికల్ డిపార్ట్మెంట్ అజాగ్రత్త చెయ్యక కరెంటు వైర్లు కింద పడిపోయిన కూడా జాగ్రత్తలు చేయలేని డిపార్ట్మెంట్ వాళ్లు. వారి వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా విచిత్ర డిపార్ట్మెంట్ వాళ్ళు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు చూసి పశువుల కైనా మనుషులకైనా ఎలాంటి ఇబ్బందులు గడకుండా చూడవలసినదిగా ప్రజలు కోరుతున్నారు.అనుకోకుండా ఇలాంటి జరిగినప్పుడు దురదృష్టకరమని రైతుకు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పీఎస్ఆర్ రోడ్డు వెడల్పుకు మార్కింగ్

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని పొట్టి శ్రీరాములు రోడ్డును 60 అడుగుల వెడల్పుతో విస్తరించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. నగరంలోని వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, నగరపాలక సంస్థ నగరంలో ట్రాఫిక్ సమస్యలను తక్కువ చేసే దిశగా ఈ నిర్ణయాన్ని తీసుకుంది. ఈ మేరకు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు మంగళవారం రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి మార్కింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ రోడ్ విస్తరణ పనుల ద్వారా వాహనదారులకు రాకపోకలు మరింత సులభతరం కానుండగా, ట్రాఫిక్ సమస్యలు భారీగా తగ్గే అవకాశం ఉంది. .నగర అభివృద్ధి దిశగా తీసుకుంటున్న ఈ చర్యలతో ఖమ్మం ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి

## యువ జర్నలిస్టు దత్తురెడ్డి హఠాన్మరణం బాధాకరం

**– మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



వరంగల్ ఈనాడు దినపత్రిక రిపోర్టర్ జీడిపల్లి దత్తురెడ్డి హఠాన్మరణం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. చిన్న వయసులోనే తనదైన శైలిలో పత్రికా రంగంలో గుర్తింపు పొందిన దత్తురెడ్డి గుండెపోటుతో మరణించటం బాధాకరమన్నారు. పత్రికా రంగం బాధ్యతతో పనిచేసిన దత్తురెడ్డి లాంటి యువ పాత్రికేయుడిని కోల్పోయిందని, ఆయన చేసిన సేవలు మరవలేనివని నామ తెలిపారు. దత్తురెడ్డి మృతిపై ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన నామ, వారి కుటుంబానికి ధైర్యం కలగాలని ఆకాంక్షిస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## భూక్యా వీరభద్రంను పరామర్శించిన పోతినేని సుదర్శన్



వైరా సూర్య మేజర్ న్యూస్ః– సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రంను పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పరామర్శించారు. గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన భూక్యా వీరభద్రంను పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, తాళ్లపల్లి కృష్ణ, వైరా సుందరయ్య నగర్ లోని తన నివాసానికి వచ్చి పరామర్శించారు. రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పార్టీ వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, డివిజన్ కమిటీ సభ్యురాలు మచ్చా మణి, సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, పారుపల్లి కృష్ణారావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు,మల్లెంపాటి రామారావు, మల్లెంపాటి ప్రసాదరావు, వైరా పట్టణం, మండలం నాయకులు గుడిమెట్ల మోహనరావు, గుడిమెట్ల రజిత, షేక్ నాగుల్ పాషా, గుమ్మా నరసింహారావు, రాచబంటి భత్తిరన్న, కామినేని రవి, కాంసాని మల్లికాంభ, తాళ్ళపాళ్ళి విజయ, గుమ్మా వెంకట సాయిలక్ష్మి, భూక్యా విజయ, ఉప్పలమడక మాజీ సర్పంచ్ జాన్ పాపయ్య, శాఖ కార్యదర్శి గరిడేపల్లి సుబ్బారావు, మేడా శారాబంది, తాత వెంకయ్య, బుర్రి ప్రసాద్, చిన్నదానయ్య తదితరులు పరామర్శించారు.

## విద్యార్థినీ విద్యార్థులు పట్ల డాక్టర్ సాతునూరి సేవలు అభినందనీయం





కల్లూరు సూర్య న్యూస్ జూన్ 24 : స్థానిక మున్సిపాలిటీ మెయిన్ రోడ్డు లో గల స్వేచ్ఛ ఐ కేర్ అండ్ అప్టికల్స్ ప్రైవేటు వైద్యులు సాతునూరి నాగేశ్వ రావు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్య సించేటటువంటి పేద విద్యార్థినీ విద్యాంర్థుల కు పలకలు నోటు పుస్తకాలు ఇచ్చి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు (ఆఎ ్తమాలజీ )స్ఫూర్తి పౌండేషన్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన గుర్తించి తన వంతుగా సహాయాన్ని నిరుపేద విద్యార్థుల కు ఉపయోగపడే సుమారుగా రూ 2500 (రెండువేల ఐదు వందల రూపాయలు ) విలువగల స్టేషనరి ని స్ఫూర్తి పౌండేషన్ కార్యాలయం నందు మంగళవారం ప్రతినిధివరక రామారావు కి అందజేశారు అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా మన సంస్థ తరుపున ఐ టెస్టులు చేస్తా అని తక్కువ ధరలో అప్టీకల్స్ ఇస్తామని వారికి ఆయన భరోసా కల్పించారు వీరి సేవా హృదయానికి స్ఫూర్తి పౌండేషన్ చైర్మన్ శ్రీ వ్యాల్ స్ఫూర్తి పౌండేషన్ దాతలు సభ్యులు వాలంటీర్స్ ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. అందులో బాగంగా పట్టణంలో కూడా అంబేద్కర్ నగర్ కు చెందిన బొబ్బలు అరుగు అనుపమ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా పేద విద్యార్థినీ విద్యార్థులకు తమ వంతుగా 50 లాంగ్ లోడ్ పుస్తకాలను స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు కు మంగళవారం తన కార్యాలయంలో అందజేశారు రఘు అనుపమ దంపతులకు స్ఫూర్తి ఫౌండేషన్ తరపున ప్రత్యేకంగా వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు అమోఘం

కల్లూరు సూర్య న్యూస్ జూన్ 24 :



పట్టణంలో గల అంబేద్కర్ నగర్ కు చెందిన దామల అజయకుమార్ జ్ఞాపకార్థం గా దామల వెంకట రమణ వారి కుమారుడు చిరంజీవి అరవింద్, కూతురు చిరంజీవి అమూల్య స్ఫూర్తి ఫౌండేషన్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి తనవంతుగా 20 నోటు పుస్తకాలను స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు కి స్ఫూర్తి ఫౌండేషన్ కార్యాలయ మందు మంగళవారం అందజేశారు కూలి పనులు చేసుకుంటూ సేవా భావంతో పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించిన వెంకటరమణ కు స్ఫూర్తి ఫౌండేషన్ వారు కృతజ్ఞతలు తెలిపారు.

# భరోసా పైకం బకాయిల కింద జమ

**–పెట్టుబడుల కాలంలో పాతబాకాయిలకు జమ వద్దు సీపీఐ(ఎం)**

**–బ్యాంకు మేనేజర్ కు సీపీఐ(ఎం) వినతి**



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి జూన్ 24)వ్యవసాయ రైతుల పెట్టుబడికి రాష్ట్రం ప్రభుత్వం ఎకరాకు రూ.6వేలు రైతు ఖాతలో జమ చేస్తే వాటిని బ్యాంకర్లు బకాయిల క్రింద జమ చేసుకుంటున్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా రైతుభరోసా పైకాన్ని రైతులను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కారేపల్లి ఎస్బీఐ మేనేజర్ కళ్యాణికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఖరీఫ్ సీజన్లో రైతు భరోసా విడుదల చేయటంతో రైతులు పెట్టుబడికి అసరాగా ఉంటుందని బ్యాంకులకు వెళ్లగా బ్యాంకర్లు రుణాలు రెన్యూవల్చేసుకోలేదని డబ్బులు ఇవ్వకుండా వెనుకకు పంపుతున్నారన్నారు. రైతు భరోసాతో పాటు పెన్షన్ పైకం, ఉపాధీ కూలీ పైకం, పంట నష్టపరిహార పైకాలు రైతులకు ఇవ్వకుండా బ్యాంకర్లు ఇబ్బందులు గురిచేస్తున్నారన్నారు. రైతులు గతంలో మ్యాన్యువల్ పహాణీపై రుణాలు తీసుకున్నారని ప్రస్తుతం అవి చెల్లక తప్పని సరిగా భూమి పాస్ పుస్తకాలుంటేనే రెన్యూవల్ చేస్తుండటంతో పేదల రుణాలు రెన్యూవల్కు నోచుకోవటం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరికి రుణమాఫీ చేస్తామని చెప్పటంతో రైతులు రుణాలు రెన్యూవల్ చేయలేదని మాఫీ సగంలోనే ఆపి వేయటంతో రుణాలు గడువుతీరిన బకాయిలుగా మారాయన్నారు. రుణమాఫీ కాక రుణాలు రెన్యూవల్ కాక వచ్చిన రైతు భరోసా పైకం చేతికి అందక రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు భరోసా, పెన్షన్, ఉపాధి కూలీల పైకాలను హోల్డ్ నుండి తీసివేసి లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు తలారి దేవప్రకాష్, వజ్జా రామారావు, ముండ్ల ఏకాంబరం, కల్తి భద్రయ్య, పాపినేని నాగేశ్వరరావు, సైదులు, సీతారాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

---

# అంగన్వాడీ టీచర్ మెహబూబ్ బి కుటుంబానికి న్యాయం చేయాలి

**–అంగన్వాడీ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి**

**–భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

కారేపల్లి (సింగరేణి)మండలం గాదేపాడులో అంగన్వాడి సెంటర్లో వీధులు నిర్వహిస్తున్న షేక్ మహబూబ్ బి గత శనివారం ప్రాజెక్టు మీటింగు ఉన్నందువలన కామేపల్లి మండలం లింగాలలో మీటింగుకు హాజరై వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో మరణించడం జరిగింది. ఆ మహబూబ్ బి కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని,వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, అదేవిధంగా యాక్సిడెంట్లో గాయపడిన అంగన్వాడి హెల్పర్ కమల కు వైద్య చికిత్సల నిమిత్తం ఆర్థిక సహకారం అందించాలని, ఆరోగ్యం మెరుగుపడేంతవరకు పని దినాలుగానే చూడాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి కి ఐ.ఎఫ్.టి.యు ఆద్వర్యం లో వినతి పత్రం సమర్పించారు. అంగన్వాడి కేంద్రాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని,ఖాళీగా ఉన్న టీచర్ మరియు హెల్పర్స్ పోస్టులను భర్తీ చేయాలని, పక్కా నూతన భవనాలను నిర్మించాలని, మెటీరియల్ గ్రాంట్,మౌలిక వసతులు కల్పించాలని,కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ లపై అధికారుల వేధింపులను అరికట్టాలని,తదితర సమస్యల పైన ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదిప్ కు భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో వినతి పత్రంఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షులు షేక్ సుబహాన్, ప్రగతిశీల అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు శిరోమణి,పారిజాతం,ఐ యఫ్ టి యు జిల్లా నాయకులు,భాను,గౌని మోహన్ రావు,పటేల్, మాధవ్,తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకు భరోసాగా కాంగ్రెస్ ప్రభుత్వం



**– రైతు భరోసా నిధులు రైతు అకౌంట్లోకి జమ**

**– హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు, –ఘనంగా రైతు భరోసా సంబరాలు**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ను గత సోమవారం నుంచి రైతుల అకౌంట్ లో జమ చేయటం పెనుబల్లి మండల రైతులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంమని రైతు భరోసా, పంట రుణమాఫీతో రుజువైందని మండల రైతులు కొనియాడారు. ఈ సందర్భంగా పెనుబల్లి మండలం పెనుపల్లి, కుప్పినకుంట్ల, అడవి మల్లెల గ్రామాలలో రైతు వేదికల యందు రేవంత్ రెడ్డి ప్రారంభించిన రైతు భరోసా సంబరాల ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోరైతు వేదికలో భరోసా సంబరాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎరుగట్ల గ్రామం లో గల రైతు వేదిక వద్ద సత్తుపల్లి శాసన సభ్యులు డా"మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డా"మట్టా దయానంద్ లకు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లకు కి పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కరీముల్లా ఆధ్వర్యంలో ఎరుగట్ల, రామచంద్రపురం గ్రామ రైతులు అందరు కలిసి హార్షం వ్యక్తం చేస్తూ వారికి పాలాభిషేకం చేసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏవీఎస్ ప్రసాద్ రాజు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకటి రామారావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, చీకటి నరసింహారావు, రాజబోయిన కోటేశ్వరరావు, పసుమర్తి విశ్వనాథ్,ఈడ కమలాకర్, మేకతోటి కాంతయ్య, బొర్రా కోటేశ్వరరావు, గూడూరు మాధవరెడ్డి, రాధాకృష్ణ, కావిటి నారాయణ, వెంకటేష్ రెడ్డి, దొంతు మాధవరావు, రాజా, గోదా చెన్నారావు రైతులు, పాల్గొన్నారు.

# ప్రైవేటు సంస్థల నుండి ప్రజలను కాపాడండి

### అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కంపాటి నరేష్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు పట్టణంలో వెలసిన ప్రైవేటు విద్యాసంస్థలు, బ్యాంకులు, వివిధ రకాల కంపెనీల నుండి ప్రజలను కాపాడాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కంపాటి నరేష్ కోరారు. ఇల్లందు మండలంలోని అనేక గ్రామాల్లో ఈ సంస్థలు వెలిశాయని, అధిక వడ్డీలతో గ్రామాల్లో నివసిస్తున్న అమాయక ప్రజలకు డబ్బులు ఇస్తూ తీరా కట్టక పోయేసరికి సమస్త వారు ప్రజలు ఇబ్బందులకు తట్టుకోలేక అనేకమంది ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. కాబట్టి మండల స్థాయి అధికారులు,జిల్లా కలెక్టర్ వెంటనే ఈ సంస్థలను రూపుమాపాలని నరేష్ కోరారు.

# జర్నలిస్ట్ పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) -** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పని చేస్తున్న జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ కల్పిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర చారి మంగళవారం జీవో జారీ చేసారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టియూడబ్ల్యుజె - టిజెఎఫ్) విజ్ఞప్తి మేరకు ఈ జీవోను జారీ చేశారు. ఈ కాపీని అందుకున్న వారిలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్లోజి శ్రీనివాస్ ,ఎండి షఫీ, టెంజు జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, నేషనల్ కౌన్సిల్ సభ్యులు చంద్ర నరసింహా రావు ,సాక్షి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో కృష్ణ గోవిందు ,సహాయ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, రాజ్ కుమార్, మన తెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ క్రాంతి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కల్లోజు శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER BHADRADRI KOTHAGUDEM.
PRESENT: SRI. M. VENKATESWARA CHARY., M.A.,

Rc.No. 2490/A8/Private Schools/2025. Date: 23/06/2025.

Sub:- School Education Bhadradri District Fee Concession to the children of working Journalist studying in Private Recognized Schools in Bhadradri Kothagudem District - Reg.

Ref:- Representation of President, Telangana State Union of working Journalists, TUWJ (TJF) Bhadradri Kothagudem, Lr. No. Nil., Dt. 13-06-2025.

The President / Gen. Secretary Telangana State Union of working Journalists, TUWJ (TJF) Bhadradri Kothagudem District President Sri. K. Srinivas have requested to inform the Private, Un Aided Schools Management of Bhadradri Kothagudem District to provide 50% fee concession to the children's studying in said schools during the academic year 2025-26. Hence the Management of Private Recognized Schools in Bhadradri Kothagudem District are informed to give fee concession to the maximum extent possible to the children of working Journalists studying in Bhadradri Kothagudem District for the academic year 2025-26.

The receipt of these proceedings should be acknowledged.

Encl:-As Stated.

District Educational Officer
Bhadradri Kothagudem.

To
All the Private recognized school management in the district through concerned Mandal Educational Officers.
Copy to the all the Mandal Educational Officers in the Bhadradri District.
Copy to the President, Telangana Recognized Schools Managements, Association, Bhadradri Kothagudem
Copy to the President, Telangana State Union of working Journalists, TUWJ (TJF) Bhadradri Kothagudem District.
Copy to the file.

# ప్రతీ ఒక్కరిపై నిఘా ఉంది... జాగ్రత్త

### రౌడీషీటర్లతో టూ టౌన్ సిఐ ప్రతాప్



**కొత్తగూడెం క్రైమ్, సూర్య, (మేజర్ న్యూస్) -** ప్రతీ ఒక్కరూ జాగ్రత్తగా నడుచుకుంటూ చట్టానికి లోబడి జీవనం సాగించాలని, లేకుంటే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయని టూ టౌన్ సిఐ ప్రతాప్ అన్నారు.టూ టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు.రామవరం, రుద్రంపూర్, గౌతంపూర్ ప్రాంతాలలో సింగరేణి సంస్థతో అనుబంధం ఉన్న ప్రాంతమని అన్నారు. దీంతో అనేక సంవత్సరాలుగా రౌడీషీటర్లు, దొంగలు అధికంగా ఉన్నారన్నారు. అనవసరమైన కొట్లాటల్లో, భూతగాదాల విషయాల్లో జోక్యం చేసుకోవద్దని అన్నారు.రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్లలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటామనిని హెచ్చరించారు.

# లక్ష్మీదేవిపల్లి మండలం రైతు వేదికలో రైతు భరోసాపై సంబురాలు

### రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర మంత్రులకు ధన్యవాదాలు తెలిపిన రైతులు



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్న్యూస్) -** ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏదైతే హామీలు ఇచ్చారో ఆ హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తున్నది.ఈ క్రమంలో లక్ష్మీదేవి పల్లి మండలపరిధిలోని రైతు వేదికలో రైతు భరోసాపై మంగళవారం రైతులు సంబురాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రైతు భరోసా నిధులు రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసి రైతన్నల మన్ననలను పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి, తొమ్మిది రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు రూ 9 వేల కోట్లను రైతు ఖాతాలో రైతు భరోసా నగదును జమ చేసింది.ఇప్పటివరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని రైట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎంపీడీవో ఎలక్ట్రికల్ ఏఈ అగ్రికల్చర్ ఏఈఓ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూణెం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎండి గౌస్పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్సర్ ఖాన్,అజ్మీర మోహన్, ఖలీల్, ధరావత్ దుబ్లా, భూక్య సీతారాం, ధారావత్ రమేష్, మండల రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీలు పరిమితికి మించి వైద్యం చేయొద్దు

### డి.ఎస్.పి చంద్రబాను హెచ్చరిక



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) -** గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్న ఆర్ఎంపీ డాక్టర్లు పరిమితికి మించి వైద్యం చేయకూడదని ఇల్లందు డిఎస్పి చంద్రభాను సూచించారు. మంగళవారం ఆర్ఎంపి వైద్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ వైద్యులు రోగులకు రెండు రోజులకు మించి వైద్యం చేయకూడదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చి వారు దోమతెరలు వాడే విధంగా చైతన్యవంతులు చేయాలని డిఎస్పి కోరారు. జ్వరం, కడుపులో నొప్పితో వచ్చే రోగులు గ్రామీణ వైద్యుల వద్దకు వస్తే వెంటనే మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని కోరారు. ఆర్థిక స్తోమత ఉన్న వారైతే కార్పొరేట్, ప్రైవేట్ వైద్యశాలకు పంపాలని సూచించారు. వర్షాకాలంలో చేనులు, చిలకల్లో నార్లు వేసి కలపులు తీసే సమయంలో దోమలు కుట్టడం లేదా ఇతర విష సర్పాల వల్ల వారికి కలిగే ఇబ్బందులను గమనించి రిఫర్ చేయాలని కోరారు. అదేవిధంగా డెంగ్యూ, మలేరియా, ప్లేట్ లైట్స్ పడిపోవడం తదితర ఇబ్బందులతో ప్రజలు వస్తే గ్రామీణ వైద్యులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం చూడకుండా మెరుగైన వైద్య కోసం సహకరించి ప్రభుత్వ వైద్యశాలకు పంపాలని కోరారు. అంతేకాకుండా ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో దోమతెరలు వాడే విధంగా వారికి అవగాహన కల్పించాలని అర్హతకు మించి వైద్యం చేయకుండా అనుభవంతో వైద్యం అందించి సేవలను కొనసాగించాలని కోరారు. ఒకవేళ అర్హత గురించి వైద్యం చేస్తే ఎట్టి పరిస్థితుల్లో రైతులను ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎస్సై లు సూర్య, హసీనా పటాన్ స్టేషన్ సిబ్బంది, ఇల్లందు మండల గ్రామీణ వైద్యులు, పాల్గొన్నారు.

# డ్రగ్స్‌ని నిర్మూలిద్దాం.. సమాజాన్ని కాపాడుదాం"





### పాలిటెక్నిక్ కళాశాలలో టూ టౌన్ పోలీసుల అవగాహన

### టూ టౌన్ సీఐ ప్రతాప్

**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-** మాదక ద్రవ్యాలను నిర్మూలించి సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని టూ టౌన్ సీఐ ప్రతాప్ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డిఎస్పీ అబ్దుల్ రహమాన్ ఆదేశాల మేరకు టూ టౌన్ సీఐ ప్రతాప్ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమాజం మొత్తం కలిసి రావాలని "ఇది ఒక వ్యక్తిని చంపడమే కాదు,సమాజంలోని అన్ని రకాల సమస్యలకు దారితీస్తుందని అన్నారు. డ్రగ్స్‌కి అలవాటుపడి యువత తమ మేధాశక్తిని వృథా చేసుకోకూడదన్నారు. డ్రగ్స్ ఒకసారి వాడినా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు.గంజాయి, డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్, ఫ్యాషన్ గా ఎంచుకుంటోందని, దీనిద్వారా విలువైన జీవితాలు నష్టపోతారని ఆయన అన్నారు. భవిష్యత్ లక్ష్యాలను ఎంచుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ తీసుకుని వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు.సహనం కోల్పోయి ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాలాంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. స్కూళ్లు, కళాశాలలు,ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, టూ టౌన్ పోలీస్ సిబ్బంది, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం : నిర్మల పుల్లారావు

**అశ్వారావుపేట రూరల్, సూర్య(మేజర్ న్యూస్) -** రైతన్నలు ఆర్థికంగా స్థిరపడాలంటే అది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని, నారాయణపురం సొసైటీ చైర్మన్ నిర్మల పుల్లారావు అన్నారు. మంగళవారం నారాయణపురం సొసైటీ కార్యాలయంలో రైతు భరోసా నిధుల విడుదల చేయటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి స్థానిక రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఇంకా నిర్మల పుల్లారావు మాట్లాడుతూ ప్రభుత్వం అన్నదాతలకు రైతు భరోసా పథకం కింద ఎకరానికి రెండు పంటలకు రూ 12వేలను రైతు ఖాతాలో జమ చేసిందన్నారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కట్టుబడి ఉందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్, భట్టి, తుమ్మల పొంగులేటి, కోరం చిత్రపటాలకు క్షీరాభిషేకం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఏకకాలంలో రైతులకు రైతు భరోసా వారి ఖాతాలో జమ చేసిన సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య ల చిత్రపటాలకు మంగళవారం సాయంత్రం ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డదానియల్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోదెం వీరయ్య , ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు పట్టణంలోని, స్థానిక 1 వార్డు, సత్యనారాయణపురంలో దొడ్డ డానియల్ ఆధ్వర్యంలో సంబరాలుజరుపుకున్నారు. అనంతరం రైతులకు మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆటో వెంకన్న, వారా రవి,వెంకన్న సార్, మున్నా, నాగిరెడ్డి, ఎండి యాకూబ్, మహిళా అధ్యక్షురాలు, గాలి పల్లి స్వరూప, బానోత్ కమలమ్మ, మల్లేశ్వరి, కమల్ కోరి, ఎనగంటి చిన్న శీను, సాతెల్ల గిరి, మలిపెద్ది కమలాకర్, ఎస్కే సాలీం, మారెల్లి శ్యామ్, చేకూరి సత్యనారాయణ, సైదులు, దళిత రత్న మేకల శ్యామ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# అనుబోస్‌లో యాంటీ డ్రగ్స్‌పై అవగాహనా సదస్సు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల్లో భాగంగా స్థానిక అనుబోస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మాదక ద్రవ్యాల వాడకం వలన కలిగే నష్టాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ మారక ద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది అని అత్యంత కఠినంగా మరకద్రవ్యాలు సరఫరా చేసే వారి పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్.ఐ జీవన్ మాట్లాడుతూ మత్తు పదార్థాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ భరత్ కృష్ణ మాట్లాడుతూ నేటి యువత రేపటి భావిభారత పౌరులు అని వీరిలో కొంత మంది డ్రగ్స్ కు ఆకర్షితులు కావడం తో దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని దీన్నీ గుర్తించి కలిగే పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనుమానాస్పదంగా ఎవరైనా ఉంటె టోల్ ఫ్రీ నెంబర్ 190కి సమాచారం ఇవ్వాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమములో కళాశాల చైర్మన్ డాక్టర్ టీ.భరత్ కృష్ణ, కరస్పాండెంట్ టి.అవని, డైరెక్టర్ ఎన్.సుబ్బారావు, ప్రిన్సిపాల్ బి.రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ వెంకన్న కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీనియర్ సెక్యూరిటీ అధికారి వంగల శ్రీనివాసరావు మృతి

## నివాళులర్పించిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్!



**కొత్తగూడం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియా సీనియర్ సెక్యూరిటీ అధికారి గా (అడిషనల్ మేనేజర్) ఎస్ అండ్ పిసిలో విధులు నిర్వహిస్తూన్నా వంగల శ్రీనివాసరావు గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. శ్రీనివాసరావు స్వస్థలం అయిన ఇల్లందులోని 3 ఇంక్లైన్ బంగ్లోస్ ఏరియాలోని వారి క్వార్టర్‌లో కొత్తగూడం ఏరియా ఐఎన్ టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మంగళవారం వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వారి మరణం అత్యంత బాధాకరమని, శ్రీనివాస్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. శ్రీనివాస్ కుటుంబానికిహాకొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ యూనియన్ ద్వారా ద్వారా ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్నిహాతెలియజేసారు. నివాళు లర్పించిన వారిలో ఐఎన్టియుసి నాయకులు, అధికారులు, సెంట్రల్ నాయకులు, బ్రాంచ్ నాయకులు, ఫిట్ కార్యదర్శిలు, ఐఎన్టియుసి ఆల్ కమిటీ నాయకులు, తదితరులు ఉన్నారు.

# కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖీ



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియా జి.యం. ఎం. షాలేం రాజు ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు పద్మావతి ఖని మైన్‌లో విధులు నిర్వహిస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మరణించిన ఉద్యోగుల వారసులు తొమ్మిది మందికి పద్మావతి ఖని ఏజెంట్ కార్యాలయంలో మంగళవారం ముఖాముఖీ (కౌన్సిలింగ్) ఏర్పాటు చేయండం జరిగింది. తొమ్మిది మంది కుటుంబ సభ్యులు, సాక్షుల సమక్షంలో ముఖాముఖీ నిర్వహించి అన్నివివరాలు నమోదు చేసి కౌన్సిలింగ్ పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి కంపెనీ నియమ నిబంధనలు అనుసరించి వారికి నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మావతి ఖని మైన్ ఏజెంట్ బి.రవీందర్, డి.జి.యం. (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, మైన్ మేనేజర్ ఎం.వి.ఎన్ శ్యాం ప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ మజ్జి మురళి, మైన్ సంక్షేమ అధికారి షేక్ షకీల్, సంబంధిత క్లర్క్ కొత్తపల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా అండతో ఇజ్రాయిల్ ఆగడాలు

## మానవ హక్కుల ఉల్లంఘన

## రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రపంచ పోలీస్, అగ్రరాజ్యం అమెరికా అండ, ఆర్థిక, ఆయుధ చేయూత తో ఇజ్రాయిల్ఇరాన్, పాలాస్తిన వంటిదేశాలపై దాడులు చేస్తూ, యుద్ధ పీపాస తీర్చుకుంటోందని, మానవ హక్కుల హననానికి పాల్పడుతోందని రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి ఒక ప్రకటనలో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇరాన్ పై యుద్ధం ప్రారంభించిన ఇజ్రాయిల్ అంతర్జాతీయ నియమాలు ఉల్లంఘించిందన్నారు. కొన్నేళ్లగా పాలస్తీన ఆక్రమణకు పాల్పడిన, అక్కడి పిల్లలను సైతం హతమారుస్తూ, మానవత్వం మర్చి పోయిందన్నారు. అమెరికా ఇజ్రాయిల్ మద్దతిస్తూ ఇతరులకు నీతులు బోధిస్తుందని ఎద్దేవా చేశారు. అమెరికా వక్ర నీతిని వదిలి, తన మిత్రుడు నేతన్యాహును అదుపులో పెట్టాలని హితవు పలికారు.

# ఏజెన్సీ గ్రామసభలను సద్వినియోగం చేసుకోండి - ఎంపీడీవో



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** ధర్తీ అభ జన్ భగీదరి అభియాన్ గ్రామ సభల నందు గిరిజనులకు సంబంధించిన పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి సూచించారు. తోగ్గూడెం గ్రామపంచాయతీలో మంగళవారం ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ ద్వారా ప్రత్యేకించి ప్రాజెక్టు అధికారి (ఐటిడిఏ) ఈ గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి సమస్య పిఓ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు దరఖాస్తు చేసిన ప్రతి సమస్య సంబంధిత శాఖకు పంపించి క్లియర్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో(ఉపాధి) పోరండ్ల రంగా, ఏపీఎం రాంబాబు( ఐకెపి), కార్యదర్శి రవి,ఏఎన్ఎం పద్మ, నరసింహులు, శ్రీనివాస్, లక్ష్మి, లలిత కుమారి, సైదమ్మ, ఉమాదేవి, సుధా తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్‌ను పరామర్శించిన కొత్వాల



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కొత్తగూడెం నూతన కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్ ను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పరామర్శించారు మంగళవారం పాల్వంచ పట్టణ పరిధి జన్కో కాలనీలోని శ్రీకాంత్ నివాసానికి వెళ్లిన కొత్వాల ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాయాల నుండి త్వరగా కోలుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, ఉండేటి శాంతి వర్ధన్, బొందిలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సజ్జన్ సమాజ్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నిషేధం పోస్టర్లు ఆవిష్కరణ




**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** సజ్జన్ సమాజ్ ఇంటర్నేషనల్ వారు నిర్వహిస్తున్న మత్తుపదార్థాల వ్యతిరేక వారోత్సవాలలో భాగంగా మంగళవారం "సజ్జన్ సమాజ్ ఇంటర్నేషనల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో పాల్వంచ డిఎస్పి కార్యాలయంలో డి.ఎస్.పి సతీష్ కుమార్ చేతుల మీదుగా పోస్టర్ విడుదల చేసారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటుపడి, తమ విలువైన భవిష్యత్తును పాడుచేసుకోకుండా, చక్కగా చదువుకొని తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా ఉన్నతం ఎదిగి, సమాజం పట్ల బాధ్యతయుతంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇలాంటి నేపథ్యంలో సజ్జన్ సమాజ్ వారు ప్రజలను,యువతను, చైతన్యం చేసే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని డిఎస్పి సజ్జన సమాజ్ వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో సర్జన్ సమాజ్ ఇంటర్నేషనల్ జిల్లా కన్వీనర్ ఎంఏ రజాక్, ఉపాధ్యక్షులు వినుకొండ శ్రీనివాసరాజు, కార్యదర్శి ఖాజా హుస్సేన్, కార్యవర్గ సభ్యులు జానీ, హైమద్ సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రైతు పండగ సంబరాలు జరపడం విడ్డురంగా ఉంది



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–** రైతు భరోసా నాలుగు సార్లు ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పండగ పేరుతో సంబరాలు చేయాలి అనడం విడ్డురంగా ఉందని అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు విమర్శించారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ రైతు పండగ సంబరాలు ఎందుకోసం చేస్తుందో చెప్పాలని డిమాండ్ చేసారు. కేసీఆర్ కంటే ఎక్కువ ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి రూ.12 వేలకు కుదించి.. అది కూడా ఇవ్వలేదని, రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ అని చెప్పి అరకొర చేసి ఎగ్గొట్టారని ఆరోపించారు.ఏ కారణం చేత రైతు మరణించినా ఆ కుటుంబానికి ధీమాగా ఉండాలని రూ.5 లక్షల సాయం అందించే రైతుబీమా రాకుండా చేసారని, కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో దాదాపు 550 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.కల్లాలకు వచ్చిన ధాన్యం నెలల తరబడి కొనకుండా కండ్ల ముందు అకాల వర్షాల పాలయ్యేలా చేసి రైతులను కన్నీళ్లు పెట్టించారన్నారు.పదేళ్ల కేసీఆర్ పాలనలో ఆత్మవిశ్వాసం నింపుకుని ఆత్మస్థైర్యంతో ఉన్న రైతులను కేవలం 18 నెలల పాలనతో నిండా ముంచి,వ్యవసాయం నడ్డి విరిచారన్నారు.ఐదు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ లాగా ఒక్క పథకం అయినా ప్రవేశపెట్టారా అని ప్రశ్నించారు. రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు అరకొరగా జమ అయినప్పటికీ ఎక్కడా సంబరాలు జరగకపోవడం, స్థానిక కాంగ్రెస్ నాయకులు కూడా స్పందించకపోవడం బాధాకరమని స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు అంటే ఎంత వ్యతిరేకత ఉందొ ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కి ఒక్కరు కూడా ఓటు వేయడానికి సిద్ధంగా లేరని, బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు ఖాయమన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు దారా యుగంధర్, యార్లగడ్డ శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## అధిక ఫీజులు వసూలుకు పాల్పడుతున్న నారాయణ విద్యాసంస్థలను బ్యాన్ చేయాలి

**నారాయణ పాఠశాల ఎదుట ఆందోళనకు దిగిన ఏఐఎస్ఎఫ్**

**నిబంధనలకు విరుద్ధంగా స్టేషనరీ యూనిఫామ్ అమ్మకాలపై విద్యాశాఖ అధికారులు స్పందించాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పహీమ్ ఖాన్**



**పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ లు ఉన్న రూమ్ ను సీజ్ చేసిన ఎంఈఓ శ్రీరామ్ మూర్తి**



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** అధిక ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ పాఠశాలను రద్దు రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే పహీమ్ ఖాన్ డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘిస్తూ స్టేషనరీ పేరుతో బుక్ స్టాల్ ఏర్పాటు చేసుకొని లక్షలాది రూపాయలు విద్యార్థులు తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తున్న ఈ విషయంపై మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నారాయణ పాఠశాల ఎదుట బేటాయించి ఆందోళన నిర్వహించారు. విద్యార్థి సంఘం నాయకులు చారువాణి ద్వారా జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి కి సమాచారం అందించారు. స్థానిక ఎంఈఓ శ్రీరామ్మూర్తి పాఠశాల వద్దకు చేరుకొని స్టేషనరీ పాఠశాల యూనిఫామ్ లు ఉంచిన రూమ్ ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా పహీమ్ ఖాన్ మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టం తుంగలో తొక్కి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థి తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్న విద్యాశాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. పేద విద్యార్థి తల్లిదండ్రులను ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఆసరాగా చేసుకొని కాసులు వసూలుకు పాల్పడుతున్న విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజులు వివరాలను నోటీసు బోర్డులో ఉంచాలినీ, విద్య హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ ఎస్టీ బీసీ వికలాంగులు పేదల వర్గాల విద్యార్థులకు 25% పీజి రాయితీ ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఈ నిబంధనలను నారాయణ పాఠశాల నిర్వాహకులు ఏ కోశానా అమలు చేయడం లేదన్నారు. (జీవో నెంబర్ 42)2010 ప్రకారం డొనేషన్లు క్యాప్టేషన్ ఫీజులు వసూలు చేయకూడదని, ఆట స్థలం తప్పనిసరిగా మున్సిపాలిటీ పరిధిలో 1000 చదరపు మీటర్లు ఉండాలని నిబంధనలు ఉన్నా ఆ నిబంధన తుంగలో తొక్కి తముష్టానుసారంగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ మాత్రం నిమ్మకు నిరత్తినట్టుగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని, విద్యాశాఖ అధికారుల అనుమతులతోనే అదనపు ఫీజులు వసూలు చేస్తున్నామని బహిరంగంగా యాజమాన్యం చెప్పడం వెనక ఆంతర్యం ఏంటని ఆయన ప్రశ్నించారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై దాడులు నిర్వహించి పర్మిషన్ లేనటువంటి విద్యాసంస్థలను తక్షణమే సీజ్ చెయ్యాలని లేనిపక్షంలో దాడులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వర్క అజిత్, జిల్లా ఉపాధ్యక్షులు గుండాల సుజన, ఇనపల్లి పవన్ సాయి, నాయకులు అక్కినపల్లి నాగేంద్రబాబు, వినయ్, వంశీ, మహేష్, కళ్యాణ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## వికే ఓసి నూతన కమిటీని ప్రకటించిన జనక్ ప్రసాద్





**మంత్రి పొంగులేటి ఆశీస్సులు తీసుకున్న నూతన కమిటీ సభ్యులు**

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం సింగరేణి వీకే ఓసి ప్రాజెక్టు ఓబి నూతన కమిటీని ఐఎన్ టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ మంగళవారం ప్రకటించారు. నూతన కమిటీ ప్రాజెక్టు సెక్రటరీగా జెట్టి మోహన్, ప్రాజెక్టు అసిస్టెంట్ సెక్రటరీగా బూరుగు సతీష్, జాయింట్ సెక్రటరీగా జోగు ప్రదీప్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా కసనబోయిన రామ్మూర్తి నియమితులయ్యారు. కమిటీ నియామక పత్రం అందుకున్న సభ్యులు గా రెవెన్యూ, పౌర సంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వద్దకు వెళ్లి మంగళవారం సచివాలయంలోని ఆయన చాంబర్లో పొంగులేటి ఆశీర్వాదం తీసుకున్నారు. తమను కమిటీలో నియమించేందుకు, ఏర్పాటుకు సహకరించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి, ఆల మురళికి, నాగేందర్ త్రివేది, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్, కార్పొరేట్ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజ్, వికాస్ యాదవ్,ఆల్బర్ట్ నాగభూషణం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ లకి కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు డిఆర్‌యూసిసి సమావేశం






**కొత్తగూడెం ప్రాంత రైల్వే సమస్యలను విన్నవించిన రైల్వే బోర్డ్ డిఆర్‌యుసి మెంబర్ శ్రీనివాసరెడ్డి**

**సౌత్ సెంట్రల్ రైల్వే డిఆర్ఎం బర్తేష్ కుమార్ జైనీకి వినతిపత్రం అందజేత**

**తిరుపతి, శిరిడికి ప్రత్యేక రైలు, కొత్తగూడెం రైల్వే స్టేషన్అభివృద్ధి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన అధికారులు**

**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)–** సికింద్రాబాద్ రైల్వే సంచలనభవన్ లో సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ డి. ఆర్. యు. సి. సి .అధికారిక సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈ సమావేశానికి సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డిఆర్ యుసి మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంత రైల్వే ప్రజా సమస్యలను పరిష్కరించాలని, కరోనాలో రద్దయిన రైళ్లను అన్నింటిని పునరుద్ధరణ చేయాలని కోరారు. అదేవిధంగా కాకతీయ రైలును మణుగూరు వరకు పొడిగించినడపాలని, బెల్గావి ఎక్స్ప్రెస్ ను తిరిగి పునరుద్ధరణ చేయాలన్నారు. డోర్నకల్ టు కొత్తగూడెం వరకు జరుగుతున్న డబ్లింగ్ పనులను తక్షణమే పూర్తి చేసి కారేపల్లిలో, కొత్తగూడెంలో అదనంగా రైల్వే ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మణుగూరు నుండి కొత్తగూడెం మీదుగా పుణ్యక్షేత్రాలైన తిరుపతి, షిరిడి కి ప్రత్యేక రైలు నడపాలని, అట్లాగే సింగరేణి, కాకతీయ రైళ్లను పాద పద్ధతిలో అదనంగా భోగీలు ఏర్పాటు చేసి స్లీపర్ కోచ్ తో పాటు ఏసీ బోగీలు కూడా ఏర్పాటు చేసి ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా సౌకర్యాలు కల్పించాలని కోరారు. కొత్తగూడెం నుండి కొవ్వూరు వరకు రైల్వే లైన్ ఏర్పాటు పనులు త్వరగా పూర్తి చేసి కొత్తగూడెం కేంద్రంగా రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని, అమృత భారత్ కింద నిర్మిస్తున్న కొత్తగూడెం రైల్వే స్టేషన్ తో పాటు ఖమ్మం మధిర రైల్వే స్టేషన్ త్వరగా పూర్తిచేసి ప్రజలకు ప్రయాణికులకు అన్ని విధాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరుతూ.. సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ మేనేజర్ బర్తేష్ కుమార్ జైనీకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైల్వే అధికారులు మాట్లాడుతూ త్వరలోనే మణుగూరు టు కొత్తగూడెం మీదుగా తిరుపతికి షిరిడీకి ప్రత్యేక రైలు ఏర్పాటు చేస్తామని, రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేపిస్తామని రైల్వే సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ ఏడిఆర్ఎం డాక్టర్ ఆర్. గోపాలకృష్ణ న్, సీనియర్ డిసిఎం సిపాలి కుమార్, సీనియర్ డివోఎం డాక్టర్ ఎ సురేష్ రెడ్డి, డీసీఎం బి. చరణ్ నాయక్, గూడ్స్ డీసీఎం విశాల్ అర్జున్, డిఆర్‌యుసిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా రైతు భరోసా సంబరాలు





**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని మల్లారం పట్వారి గూడెం నాగుపల్లి వేదికలలో రైతు భరోసా సంబరాలు మంగళవారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో రైతు సోదరులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్యంగా రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు పాల్గొని వారి సందేశాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి తొమ్మిది రోజుల్లో రూ 9 వేల కోట్లను రైతు భరోసా నగదు రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా వ్యవసాయానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలు చేపట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దారు, ఎంపీడీవో, వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ సెక్రెటరీ సంజీవరెడ్డి, ప్రజాప్రతినిధులు రావు గంగాధర్ రావు గారు చిన్నంశెట్టి యుగంధర్, అత్తులూరి వెంకట రామారావు, కక్కిరాల రమేష్, పగడాల రాంబాబు, గట్ల సర్వేశ్వరరావు, వాల్మీకి రాంబాబు, చక్రాల మల్లేశ్వరరావు, చామర్తి గోపి శాస్త్రి, చిన్నంశెట్టి చిట్టిబాబు,ఇతర రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ ను చేయండి

**-జిల్లా కలెక్టర్,డీఈవో లకు వినతి పత్రం అందించిన**

**-ఆఫ్ ఈస్ట్ జోన్ సభ్యుడు పసుమర్తి శ్రీనివాస్**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల పై నియంత్రణ చేయాలని జిల్లా కలెక్టర్, డీఈవో లను ఆఫ్ ఈస్ట్ జోన్ సభ్యుడు పసుమర్తి శ్రీనివాస్ కోరారు. మంగళవారం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,డీఈఓ ఎస్.సత్యనారాయణ లను కలిసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించకపోవటం తో ప్రైవేట్ పై వెళ్తున్నారని అన్నారు.విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం సీట్లు రిజర్వేషన్ ను వెంటనే అమలు చేయాలని కోరారు.ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఫీజుల దోపిడి చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలను బ్రతికించుకోవాలని సూచించారు.ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు పాఠశాలల దోపిడీని అరికట్టకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# డోనాల్డ్ ట్రంప్ యుద్ధ పిపాసి

**-అమెరికా యుద్ధ కాంక్ష వల్లనే ప్రపంచంలో అశాంతి**

**-ఖమ్మంలో వామపక్షాల నిరసన**




ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ :

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ యుద్ధ పిపాసి అని ప్రపంచ శాంతికి భంగం కలిగిస్తూ ఇరాన్పై దాడికి తెగబడ్డాడని వామపక్షాల నేతలు ఆరోపించారు. కేవలం ఆయుధ వ్యాపారం కోసమే అమెరికా ప్రపంచ శాంతికి భంగం కలిగిస్తుందని అమెరికా సామ్రాజ్యవాద కాంక్షతో ప్రపంచ పోలీసులా వ్యవహరించాలని ప్రయత్నిస్తుందని వారు ఆరోపించారు. మంగళవారం సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) మాస్స్, సిపిఐ(ఎంఎల్) - న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డులో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు సిపిఐ కార్యాలయం నుంచి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్షాల నేతలు మాట్లాడుతూ ఇరాన్పై అమానుషంగా దాడి చేస్తుందని గాజాపై ఇజ్రాయిల్ దాడిని సమర్థించడమే కాకుండా స్వయంగా ఇరాన్పై దాడికి పాల్పడడం సామ్రాజ్యవాద కాంక్షలో భాగమేనన్నారు. ప్రపంచ శాంతికి అమెరికా భంగం కలిగిస్తున్న భారత ప్రధాని మోడీ మౌనంగా ఉండటం పరోక్షంగా ట్రంప్ను సమర్థించడమేనన్నారు. గాజాలో మహిళలు, పసిపిల్లలు అని చూడకుండా ఇజ్రాయిల్ వరుస దాడులు చేస్తుందని దీనిపైన భారత్ తన వైఖరిని స్పష్టం చేయలేదని వారు దుయ్యబట్టారు. ప్రపంచంలో అశాంతి నెలకొనడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ఇబ్బందులు పడనున్నారని వారు తెలిపారు. అంతర్జాతీయ చట్టాలను లెక్కచేయకుండా ఇరాన్ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసేవిధంగా వ్యవహరిస్తున్న అమెరికా వైఖరిని యావత్ ప్రపంచం ఖండించాలని వారు -విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియా దేశాలపై ఆధారపడిన భారత్ లాంటి దేశాలకు ఇబ్బంది కలగనుందని వారు తెలిపారు. భారత్ అలీన విధానాన్ని కాదని అమెరికా, ఇజ్రాయిల్ అనుకూల విధానాన్ని పాటిస్తుందని దీనిని - విడనాడి యుద్ధాన్ని ఆపడానికి భారత్ ప్రయత్నించాలని వామపక్షాల నేతలు కోరారు. సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు బాగం హేమంతరావు, దండి సురేష్, నున్నా -నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వర్లు, ఝాన్సీ, జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, కొండపర్తి గోవిందరావు, వై. విక్రం, శింగు నర్సింహారావు, బిజి క్లెమెంట్, పోటు కళావతి, మహ్మద్ సలాం, మాదినేని రమేష్, బొంతు రాంబాబు, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి పద్మ, యర్రా శ్రీను, రావి శివరామకృష్ణ, మంగతాయి, పగడాల మల్లేష్, మేకల శ్రీను, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

# యువ జర్నలిస్టు దత్తురెడ్డి హఠాన్మరణం బాధాకరం -మాజీ ఎంపీ నామ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఈనాడు వరంగల్ రిపోర్టర్ జీడిపల్లి దత్తురెడ్డి హఠాన్మరణం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. చిన్న వయసులోనే తనదైన శైలిలో పత్రికా రంగంలో గుర్తింపు పొందిన దత్తురెడ్డి గుండెపోటుతో మరణించటం బాధాకరమన్నారు. పత్రికా రంగం బాధ్యతతో పనిచేసిన దత్తురెడ్డి లాంటి యువ పాత్రికేయుడిని కోల్పోయిందని, ఆయన చేసిన సేవలు మరవలేనివని నామ తెలిపారు. దత్తురెడ్డి మృతిపై ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన నామ, వారి కుటుంబానికి ధైర్యం కలగాలని ఆకాంక్షిస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# గౌతమి జిల్లా సమైక్య అధ్యక్షురాలుగా సంధ్య ఏకగ్రీవ ఎన్నిక

**-సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత ధన్యవాదాలు**

**-జిల్లా సామెక్య అధ్యక్షురాలు కుక్కల సంధ్య**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని పైనంపల్లి గ్రామం నివాసి కుక్కల సంధ్య మండల మదర్ థెరీసా మండల సమైక్య అధ్యక్షురాలుగా ఎన్నికై అనంతరం జరిగిన జిల్లా సమావేశంలో ఖమ్మం జిల్లా,గౌతమి జిల్లా సమైక్య అధ్యక్షురాలుగా కుక్కల సంధ్య ఎన్నిక కావడం జరిగిందని .అనంతరం ఆమె మాట్లాడుతూ... జిల్లా సామక్య అధ్యక్షురాలుగా ఎన్నుకోవడం సంతోషం కలిగించిందని అన్నారు. జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నిక కాటానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.అందరి సహాయ సహకారాలతో ముందుకు కొనసాగుతానని వెల్లడించారు. అధ్యక్షురాలుగా ఎన్నికైన ఆమెకు ఏపిఎం,సీసీలు అభినందనలు తెలిపారు. అభినందించిన వారిలో ఏపీఎం.ఆర్.శ్రీనివాసరావు సీసీ పెద్దపాక వెంకటేశ్వరరావు,సురేఖ, డి. మంగమ్మ,పి.నాగమణి.వై. నాగమణి,వడ్లమూడి వెంకట్రావమ్మ,మోహన్, ఎమ్మెస్ అకౌంటెంట్ జయమ్మ,లక్ష్మి తదితరులు ఉన్నారు.

# జై గణేష్ భక్తి సమితి తెలంగాణ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ గోపి గౌర్రె నియామకం



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం జిల్లా , ముదిగొండ మండలం , వల్లభి గ్రామానికి చెందిన గోపి గౌర్రె ను జై గణేష్ భక్తి సమితి తెలంగాణ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ గా నియమిస్తూ గౌరవ తెలంగాణ స్టేట్ పబ్లిసిటీ సెక్రటరీ అండ్ ఖమ్మం ఇంచార్జ్ మైలవరపు మణికంఠ , గౌరవ అధ్యక్షులు ఎమ్మెల్సీ దయానంద గుప్తా , వైస్ చైర్మన్ నవీన్ ముదిరాజ్ నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు . జై గణేష్ భక్తి సమితి తెలంగాణ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ గోపి. గౌర్రె నియమించినందుకు జై. జీ.బి.ఎస్.టి వ్యవస్థాపకులు , తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు , జాతీయ వ్యవస్థాపకులు జైన్ కుమార్ కు , జాతీయ ప్రధాన కార్యదర్శి సి జగదీష్ కు , రాష్ట్ర వైస్ చైర్మన్ తల్లారి నవీన్ ముదిరాజ్ కు , తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భువనేశ్వరి దేవి.మహేష్ చారి కు , లయన్ విజయ రంగారావు కు , తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎల్ రవికాంత్ కు , రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రావణ్ కుమార్ కు , జె.జి.బి.ఎస్.టి వ్యవస్థాపక అధ్యక్షులు చైర్మన్ లకు రాష్ట్ర టీంకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ సందర్భంగా గోపి గౌర్రె మాట్లాడుతూ తెలంగాణ జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకుడిని పూజించండి పర్యావరణ కాపాడాలని కోరారు .

# బోనకల్ లో ఘనంగా 'రైతు భరోసా' విజయోత్సవ సంబురాలు

## -సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

స్థానిక మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా విజయోత్సవ సంబురాలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా కింద నిధులు రైతుల ఖాతాల్లోకి విడుదల చేసిన సందర్భంగా మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు లు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం టపాసులు పేల్చి, స్వీట్లు పంచారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సుపరిపాలన కొనసాగుతుందని నాయకులు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు రైతుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఇది రైతు ప్రభుత్వమని, రైతుల సర్వతో ముఖాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని తెలిపారు. ఎన్నికల హామీల్లో భాగంగా ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా పథకాల అమలు కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ



పథకాల తీరు పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కేవలం 18 నెలల్లో రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇలాంటి పథకాలు అమలు చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, ఎర్రంశెట్టి సుబ్బారావు, పాసంగలపాటి కోటేశ్వరరావు, బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోటపల్లి స్వామి గోవిందాపురం ( ఏ) గ్రామ శాఖ అధ్యక్షుడు భాగం పాపారావు, మరీదు శ్రీనివాసరావు, వట్టికొండ రామకృష్ణ, యార్లగడ్డ కృష్ణయ్య, నల్లమోతు సత్యనారాయణ, చిర్రా ఆదిలక్ష్మి, జెట్టం పుల్లయ్య, అంతోటి వెంకటేశ్వర్లు. నల్లమోతు సత్యనారాయణ. వెంకన్న, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా సంబరాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్**



. కూసుమంచి రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా జరిగిన రైతు భరోసా సంబరాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రసంగాన్ని కూసుమంచి రైతు వేదికలోని వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా వీక్షించారు. అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ జిల్లాలో రైతులకు సరిపడా విత్తనాలు మరియు ఎరువుల నిల్వలు ఉన్నాయని తెలియజేశారు. ఖమ్మం జిల్లాలో రైతు భరోసా ద్వారా 3,53,794 మంది రైతులకు 4.36 కోట్లు జమ అయ్యాయని, ఇది రైతుల పండుగ అని తెలియజేశారు , సకాలంలో రైతులకు పెట్టుబడి సాయం అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు . వ్యవసాయంలో రైతులకు ఏదైనా సమస్య వస్తే వ్యవసాయ విస్తరణ అధికారిని కానీ మండల వ్యవసాయ అధికారిని కానీ లేదా సహాయ వ్యవసాయ సంచాలకులను గాని సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య ,జిల్లా ఉద్యాన శాఖ అధికారి, విద్యుత్ శాఖ డిఈ , కూసుమంచి డివిజన్ ఏ డి ఏ సరిత ,ఆత్మ కమిటీ చైర్మన్ శివరామకృష్ణ , మండల వ్యవసాయ అధికారి వాణి , ఉద్యాన శాఖ అధికారిణి అపర్ణ, ప్రియాంక, రవీందర్, రవికుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం

## - ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో రైతు భరోసాపై సంబురాలు

## -తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ సంబురాలు

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏదైతే హామీలు ఇచ్చారో ఆ హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా రైతు భరోసా నిధులు రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసి రైతన్నల మన్ననలను పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి, తొమ్మిది రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో రైతు భరోసా నగదును జమ చేసింది.. అంటే ఇప్పటివరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి అలాగే తెలంగాణ మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ అభినందనలు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, శ్రీమతి సోనియా గాంధీ, లోక్ సభ పక్షనేత శ్రీ రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు , వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వ రరావు, అదేవిధంగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార



శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్లకు మరియు రాష్ట్ర మంత్రి వర్యులు అందరికీ,శాసనసభ సభ్యులకు ,శాసనమండలి సభ్యులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఖమ్మం జిల్లా రైతుల పక్షాన ప్రత్యేకమైన అభినందనలు మరియు ధన్యవాదాలు తెలుపుతూ స్వీట్లు పంపిణీ చేసి పాలాభిషేకం చేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,పొట్ల. నాగేశ్వరావు, రాయల.నాగేశ్వరరావు, మేయర్ పూనకొల్లు.నీరజ, ఎ ఎం సి చైర్మన్ హనుమంత రావు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా వారితో పాటు ఖమ్మం జిల్లా నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు కార్పొరేటర్లు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# టీజేఎస్‌లో చేరిన ఉద్యమ నాయకులు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ కోదండరామ్ సమక్షంలో ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకులు పార్టీలో చేరారు.ఖమ్మం జిల్లా ఉద్యమ జేఏసీ అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు,తీగ రాములు మంగళవారం హైద్రాబాద్ లో టీజేఎస్ కార్యాలయంలో కోదండరామ్ సమక్షంలో చేరారు.వీరికి పార్టీ కండువా కప్పి సాదారంగా అహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో పార్టీ ని తిరుగులేని శక్తి గా నిలపాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నాటికి జిల్లా లో పార్టీ ని మరింత పటిష్టంగా నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ. నాయకులు బాబు, నాగేశ్వరరావు,బెల్లంకొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మండల మహాసభను జయప్రదం చేయండి

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఈనెల 26న నిర్వహించనున్న సిపిఐ మండల 14వ మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంటికో మనిషి శాక్కోబండి చొప్పున కామ్రేడ్స్ కదం తొక్కాల్సిందిగా కోరారు. మహిళా కార్యకర్తలు ఎర్ర చీర, కామ్రేడ్స్ ఎర్ర చొక్కా ను ధరించుకొని రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దీనికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ..కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు, పగిళ్ల వీరభద్రం, గిరిజన సంఘం నాయకులు పాలిత్య శ్రీను పాల్గొన్నారు.

**ఏదులాపురంలో ఇంటింటి ప్రచారం...**

సిపిఐ మండల మహాసభ విజయవంతం కోరుతూ ఏదులాపురంలో ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్రించిన కరపత్రాలను అందజేసి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, మండల సమితి సభ్యులు మిడకంటి పెద్ద వెంకటరెడ్డి , వెంపటి సురేందర్, వెన్నం భాస్కర్, 31 వ డివిజన్ కార్యదర్శి దొంతగాని వెంకన్న , సహాయ కార్యదర్శి మేళ్లచెరువు రవి, యువజన సంఘం సభ్యులు మామిడాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గువ్వలగూడెంలో భీమా రూ.3 లక్షలు అందజేసిన

## -మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం లోని గువ్వలగూడెం గ్రామంలో భీమా నిధి రూ.3 లక్షలను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. గ్రామానికి చెందిన సాయి జ్యోతి స్వయం సహాయక సంఘం సభ్యురాలు రావెళ్ల లక్ష్మి ఇటీవల మృతి చెందారు.అమె రుణం ద్వారా ఇన్సూరెన్స్ చెల్లించటంతో రూ.3 లక్షల భీమా నిధి ని మంజూరు చేశారు.మంగళవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతీ ఒక్కరూ ఇన్సూరెన్స్ చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీ సురేఖ,గ్రామ పెద్దలు జిల్లపల్లి నాగేశ్వరరావు, వంగూరి వెంకటేశ్వర్లు, వంగూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి

## -ఘనంగా రైతు భరోసా సంబురాలు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

మండల పరిధిలోని బోనకల్, చిన్నబీరవల్లి, ముష్టికుంట్ల రైతు వేదికలలో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు భరోసా సంబురాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రైతు భరోసా లబ్ధి పొందిన రైతులతో ముఖాముఖి నిర్వహించారు. కొంతమంది రైతుల నుంచి వ్యవసాయ పంటల సాగు వివరాలు, వరి పంట బోనస్ వివరాలు, రుణమాఫీ పథకాల లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కేంద్రాల ద్వారా ముఖ్య శాస్త్రవేత్తల నుంచి రైతులకు పలు సూచనలు మరియు సలహాలు అందించుటకు ఉపయోగపడుతుందని అదేవిధంగా వ్యవసాయంలో నూతన సాంకేతిక పద్ధతులను, మెలుకువలు శాస్త్రవేత్తల ద్వారా అందించడానికి సులువుగా ఉంటుంది అని పేర్కొన్నారు. ప్రతి మంగళవారం వివిధ ముఖ్య శాస్త్రవేత్తల ద్వారా వివిధ పంటలపై, క్షేత్రస్థాయిలో రైతులకు పలు సాంకేతిక సలహాలు అందించడానికి ఒక ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో




ముఖ్య అతిథిగా మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు, మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్,తహసీల్దార్ ఎం రమాదేవి, ఎంపీడీవో ఆర్. రమాదేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత, పండగ అనూష, మరీదు త్రివేణి, గోగుల హరికృష్ణ, షేక్ హుస్సేన్ సాహెబ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ నల్లమోతు సత్యనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ ప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మండల కాంగ్రెస్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, భాగం పాపారావు,తమ్మారపు వెంకటేశ్వర్లు పాసంగులపాటి కోటేశ్వరరావు, మరీదు శ్రీను, తోటపల్లి స్వామి, వట్టికొండ రామకృష్ణ, అంతోటి వెంకటేశ్వర్లు, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## - తిరుమలాయపాలెం మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు గద్దల సుధాకర్

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్**



రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తిరుమలాయపాలెం మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు గద్దల సుధాకర్ అన్నారు. రైతు భరోసా డబ్బులు అన్నదాతల ఖాతాల్లో జమ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎకరాకు రూ. 12 వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు ప్రభుత్వం భరోసా కల్పించిందన్నారు. రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులకు సాగు పెట్టుబడి సాయం అందించడంతో పాటు, పండించిన పంటలకు మద్దతు ధరను ప్రభుత్వం కల్పిస్తోందని అన్నారు. గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటు న్న సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించిందని అన్నారు. అన్నదాతల అభ్యు న్నతికి పాల్పడుతున్న రేవంత్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు .

# ఎర్రుపాలెంలో రైతు భరోసా సంబరాలు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మీనవోలు,జమలాపురం రైతు వేదికల్లో, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మంగళవారం రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కమిటీ, మండలంలోని రైతుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్య వాదాలు తెలుపుతూ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి అనంతరం స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏదైతే హామీలు ఇచ్చారో ఆ హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ, అదేవిధంగా రైతు భరోసా నిధులు రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసి రైతు మన్ననలను పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి తొమ్మిది రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో రైతు భరోసా నగదును జమ చేసింది.. అంటే ఇప్పటివరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన



ధన్యవాదాలు, అభిన ందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా. రామకృష్ణ, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తల్లపురెడ్డి నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి, నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు,బోగ్గుల గోవ ర్ధన్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ కంచర్ల వెంకట నరసయ్య, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, మీడియా ఇంచార్జ్ మల్లెల లక్ష్మణరావు, పంబి.శివ, దేవరకొండ రాజీవ్ గాంధీ,శీలం. వెంకట్రామిరెడ్డి, నన్నపనేని రామారావు, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యన్నం పిచ్చిరెడ్డి,జి. బాబు రావు, పసుపులేటి వెంకటనారాయణ, జంగా పుల్లారెడ్డి, హనుమంతరావు, పురుషోత్తం రాజు, రత్నాల్ రెడ్డి, షేక్.షాబాషా,యన్నం వెంకటేశ్వర రెడ్డి, ఆటో శీను, సగ్గుర్తి.కిషోర్, వేమిరెడ్డి. వెంకటరెడ్డి, దేవరకొండ శీను, అనిల్,మండల కాంగ్రెస్ నాయకులు,రైతులు, అభిమానులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి- సిఐ మధు.

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మధిర సీఐ మధు.. విద్యార్థులకు సూచించారు . మంగళవారం బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల కట్టడి వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వాడటం వల్ల జరిగే నష్టాలు గురించి విద్యార్థులకు సూచన సలహాలు ఇచ్చారు. సీఐ మధు మాట్లాడుతూ. విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండే విధంగా చూసుకోవాలని.. డ్రగ్స్ రహిత మాదక ద్రవ్యాలుగా గ్రామాలు ఉండాలని అన్నారు. విద్యార్థులు ఇంటికి వచ్చిన తర్వాత పిల్లల నడవడిని.. మాటతీరును తల్లిదండ్రులు గమనించాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై రమేష్ కుమార్, పోలీస్ సిబ్బంది కళాశాల ప్రిన్సిపాల్, రవికుమార్, అధ్యాపకులు రామారావు,తిరుపతి రెడ్డి, విశ్వేశ్వరరావు,రహీం విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి


## -తిరుమలయపాలెం ఎస్ఐ



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

మంగళవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు ఏర్పా టు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలన్నారు. జీవితంలో ఉన్న త శిఖరాలను అందుకోవాలని సూచించారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువు పై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ సమాజంలో రోజురోజుకు యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలై బంగారు జీవితాలను ఆగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి విజయ కుమారి మాట్లాడుతూగంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని పోలీస్ వారికి ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని సూచించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూమాదకద్రవ్యాలు సేవించడం వలన వ్యక్తులు తమ భావోద్వేగాలపైన నియంత్రణ కోల్పోతారని తద్వారా చదువు పైన ధ్యాస ఉండదని, ఫలితంగా వారు చదువులో వెనుకబడటమే కాక తమ సమవయస్కుల తో అనేక ఇబ్బందులకు గురవుతారని చెప్పారు దీనివలన ప్రధానంగా నాడీ వ్యవస్థ, శ్వాస వ్యవస్థ, జీర్ణ వ్యవస్థ, రక్తప్రసరణ వ్యవస్థ, మరియు విసర్జన వ్యవస్థలు ప్రధానంగా దెబ్బతినడం వల్ల చిన్న వయసులోనే అనేక వ్యాధులకు గురై నపుంసకత్వాన్ని పొందుతారని తద్వారా చేజేతుల తమ జీవితాన్ని కోల్పోతారని తెలిపారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ధన మూర్తి, హమీద్, నాగేశ్వరరావు శోభన కృష్ణ కళా హనుమంతు శేష పని శ్రీనివాసరావు రఘుబాబు నరేందర్ పాల్గొన్నారు

# రైతు వేదికలో రైతు భరోసా సంబరాలు



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలాయపాలెం మండలపరిధిలోని దమ్మాయిగూడెం, రైతు వేదికలో రైతుభరోసా సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రైతు వేదికలో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇచ్చిన ప్రసంగాన్ని రైతులు వీక్షించారు. రైతు భరోసా ముగింపు కార్యక్రమంలో భాగంగా వానాకాలం 2025 పెట్టుబడి సాయంపై సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సీతారామరెడ్డిఏ ఈ ఓ లు కరిష్మా, బాలకృష్ణ, లంక రమేష్ ఆసియా ప్రదీప్ సాధన ఉపేందర్ మాజీ జెటీపీసీ బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీ అశోక్, రైతులు రామసహాయం అరవింద రెడ్డి, పోట్ల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.